విశాలాంధ్ర
కృష్ణా జిల్లా

నేడు రైతు సంఘాల ధర్నా

విశాలాంధ్ర-విజయవాడ : ఆంధ్రప్రదేశ్ రైతు సంఘాల సమన్వయ సమితి ఆధ్వర్యంలో విజయవాడ అలంకార్ సెంటర్ దగ్గర ధర్నా చౌక్‌లో శనివారం ఉదయం 10 గంటలకు ధర్నా చేస్తారని సీపీఐ కృష్ణాజిల్లా సమితి నాయకులు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి కృష్ణాజిల్లా రైతు సంఘం నాయకులు, కార్యకర్తలు హాజరు కావాలని కోరారు.

చంద్రబాబుతో కాగిత భేటీ

విశాలాంధ్ర-పెడన, బంటుమిల్లి : టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు నిర్వహిస్తున్న 'వన్ టు వన్' కార్యక్రమంలో బాగంగా టీడీపీ పెడన నియోజకవర్గ ఇంఛార్జి కాగిత కృష్ణప్రసాద్ శుక్రవారం ముఖాముఖి సమీక్షలో పాల్గొన్నారు. నియోజకవర్గ పార్టీ పరిస్థితులపై చర్చించారు. ఈ విషయంపై చంద్రబాబు మాట్లాడుతూ పెడన నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీకి మరింతబలం చేకూర్చి, స్థానిక సమస్యలపై పోరాటం చేసి 2024లో తెలుగుదేశం పార్టీని గెలిపించాలని కాగిత కృష్ణప్రసాద్‌కు తెలిపారు.

గుడివాడలో... అభివృద్ధి పనులు

విశాలాంధ్ర-గుడివాడ : పట్టణంలోని వార్డుల్లో జరగనున్న అభివృద్ధి పనులకు శుక్రవారం ఎంపీ వల్లభనేని బాలశౌరి శంకుస్థాపనలు చేశారు. స్థానిక అంజుమాన్ కమిటీ భవనం అభివృద్ధికి ఎంపీ నిధుల నుండి రూ.20లక్షలు, 10వార్డులోని అల్యూమినియం గౌడ‌ను సమీపంలో రోడ్డు, డ్రైనేజీ, కల్వర్టుల నిర్మణానికి రూ.13లక్షల 50వేలతో, పెద్దఎరికిపాడులలో పార్క్, ఆదర్శనగర్‌లో సిసి రోడ్డులతో పాటు పలు అభివృద్ధి కార్యాక్రమలను ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వైపీపి రాష్ట్రనాయకులు దుక్కిపాటి శశిభూషణ్, పట్టణా అధ్యక్షుడు గొర్ల శ్రీను, నారాయణరెడ్డి, దిగుడివాడ యంగ్‌మెన్ ముస్లీం అసోసియేషన్ నౌజవానానే అంజుమన్ అధ్యక్షులు షేక్ రహమతుల్లా షరీఫ్, మౌలాలి, సర్దార్ బేగ్, సర్‌తాజ్ బాషా, షయ్యద్ గఫార్, రహీమ్, బాజీ పాల్గొన్నారు.

బేస్‌లైన్ సర్వే పరిశీలన

విశాలాంధ్ర-కూచిపూడి : మండలంలోని పెదపూడి యూపీ పాఠశాలలో విద్యార్థుల్లోని సామర్థ్యాలను టీచింగ్ ఎట్.రైట్ లెవెల్ (టి.ఏ.ఆర్.ఎల్) జిల్లా కోఆర్డినేటర్ రామకృష్ణ శుక్రవారం పరిశీలించారు. ఈనెల మొదటి రెండు వారాలలో 3, 4, 5 తరగతుల విద్యార్థులకు నిర్వహించిన బేస్ లెవెల్ టెస్ట్ పరీక్షలలో పాల్గొన్న విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించి తగు సూచనలను చేశారు. విద్యార్థుల్లోని ఏ, బి, సి, డి స్థాయిలను బట్టి తీసుకోవాల్సిన విద్యా బోధనపై ప్రధానోపాధ్యాయులు జి.ఉషారాణి, ఆయా సబ్జెక్టులు బోధించే ఉపాధ్యాయులకు తను సూచనలు అందజేశారు. భవిష్యత్తులో నిర్వహించే పరీక్షల్లో ఆ విద్యార్థులు ఈ పరీక్షల్లో పొందిన గ్రేడ్.లను అధిక మించేరీతిలో తీర్చిదిద్దాలని ఆదేశించారు.

'ధర్మాగ్రహ' దీక్షలు జయప్రదం చేయాలి

విశాలాంధ్ర-మచిలీపట్నం టౌన్ : అగ్రిగోల్డ్ కంపెనీ బాధితుల 30 గంటలు ధర్మాగ్రహ నిరాహార దీక్షలను జయప్రదం చేయాలని అగ్రిగోల్డ్ అండ్ ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు కే గగన్ పిలుపునిచ్చారు. స్థానిక సీపీఐ కార్యాలయంలో శుక్రవారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ అగ్రిగోల్డ్ కంపెనీ మోసానికి బలై లక్షల మంది జీవితాలు తలకిందులు అయ్యాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఏడున్నర సంవత్సరాల నుండి అలుపెరగని పోరాటం చేస్తున్నప్పటికీ ఈ రాష్ట్ర ప్రభుత్వాలు మాట నిలబెట్టుకోకుండా బాధితుల సమస్యలు పూర్తిగా పరిష్కరించకుండా కాలం వెలుబుచ్చుతున్నారని ఆయన వాపోయారు. జగన్మోహన్‌రెడ్డి యాత్ర చేసిన సందర్భంగా పలు సభలలో అధికారంలోకి వచ్చిన వెంటనే వారం రోజుల్లో రూ.20 వేలలోపు బాధితులకు, ఆరు నెలలలోపు మొత్తం బాధితులు అందరికీ పూర్తి న్యాయం చేస్తానని మాట ఇచ్చి, గెలిచి నేటికి 42 నెలలు అయినా పూర్తి న్యాయం చేయలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అగ్రిగోల్డ్ సంస్థకు డబ్బు కట్టిన వారి ఊసే ఎత్తడం లేదని, అగ్రిగోల్డ్ బాధితుల సమస్యలను పరిష్కరించడానికి రాష్ట్ర ప్రభుత్వం గత సంవత్సరం ఆగస్టు 29వ తేదీన వేసిన ఉన్నత అధికారులతో కూడిన కమిటీ ఒక్కసారి కూడా సమావేశపరిచి బాధితుల సమస్యలను వినుటకు ప్రయత్నించకపోవడం ప్రభుత్వ బాధిత్యారాహిత్యానికి నిదర్శనం అని ఆయన ఈ రాష్ట్ర ప్రభుత్వాన్ని దుయ్యబట్టారు. సీపీఐ నాయకులు మోదుమూడి రామారావు మాట్లాడుతూ రాష్ట్రంలో ఇంకా మిగిలిన రూ.10, 20 వేలలోపు బాధితులందరికీ తక్షణమే చెల్లింపులు చేపట్టాలని, 2022 డిసెంబరు 31లోపు రూ.20 వేల పైబడిన బాధితులందరికీ పూర్తిగా చెల్లింపులు జరిగేటట్లు స్పష్టమైన ప్రణాళికను ప్రకటించాలని, అగ్రిగోల్డ్ సంస్థలో స్థలాలు, పొలాలు కొన్నవారికి వారి ప్లాట్లను, వ్యవసాయ భూములను స్వాధీనం చేసుకొని, వ్యవసాయ భూముల కౌలు బకాయిలను వెంటనే చెల్లించాలని, ఇంతటి ద్రోహానికి కారకులైన అగ్రిగోల్డ్ యాజమాన్యం బినామీ, వ్యక్తిగత ఆస్తులను జప్తుచేసి వారిని కఠినంగా శిక్షించాలి ఆయన ప్రభుత్వాన్ని కోరారు. సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి లింగం ఫిలిప్ మాట్లాడుతూ స్వాధీనం చేసుకున్న అగ్రిగోల్డ్ సంస్థ యొక్క వేలకోట్ల ఆస్తులను ప్రభుత్వమే కొనుగోలు చేసి బాధితులందరికి పూర్తిగా న్యాయం చేయాలని, చేయాలని డిమాండ్‌చ ఏశారు. అగ్రిగోల్డ్ బాధితులలో ఆత్మహత్యలు, అసహజ మరణాలకు గురైన బాధిత కుటుంబ సభ్యులకు రూ.10 లక్షల ఎక్స్‌గ్రేషియా వెంటనే చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో వి శ్రీనివాసరావు, వి లక్ష్మణరావు, ఎండి బసర్, పరస ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కార వేదిక దర్బార్ పెరేడ్

విశాలాంధ్ర-మచిలీపట్నం: ఏఆర్ పోలీస్ సిబ్బంది సమస్యలు పరిష్కరించేందుకు దర్బార్ పెరేడ్ ఉపయోగపడుతుందని ఎస్పీ పి.జాషువా అన్నారు. పోలీస్ పెరేడ్ గ్రౌండ్‌లో శుక్రవారం దర్బార్ పెరేడ్‌ను నిర్వహించారు. పెరేడ్‌కు ఎస్పీ జాషువా ముఖ్యఅతిధిగా హాజరు కాగా అడిషనల్ ఎస్పీ ఎస్.వి. రామాంజనేయులు, ఏఆర్ ఏఎస్పీ ఎస్.వి.డి.ప్రసాద్, ఏఆర్ డీఎస్పీ పి.విజయ్‌కుమార్ హాజర య్యారు. తొలుత పెరేడ్ కమాండర్‌చే గౌరవవందనం స్వీకరించిన ఎస్పీ జాషువా సిబ్బంది టర్నోవర్ చెక్ చేయడం కోసం అడిషనల్ ఎస్పీతో కలసి ప్రతి ఒక్కరిని పరిశీలించారు. నీట్ టర్నౌట్ కలిగిన సిబ్బందికి రివార్డులకు సిఫారసు చేశారు. ప్లాటూన్ల వారీగా గౌరవవందనం స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రజలు ప్రశాంతమైన వాతావరణంలో జీవించటంలో పోలీస్ శాఖ పాత్ర విశిష్టమైనదన్నారు. అన్ని శాఖలు విధులు నిర్వహిస్తున్నప్పటికి పోలీస్ యూనిఫారం అంటే ప్రజల్లో ఉండే ధైర్యం వేరన్నారు. అనంతరం విధినిర్వహణలో ఎదుర్కొంటున్న ఇబ్బందులు, పలు రకాలైన సమస్యలను తెలుసుకుని వాటిని త్వరితగతిన పరిష్కరించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

నాడు-నేడు పనులకు శంకుస్థాపన

విశాలాంధ్ర-కూచిపూడి : దక్షిణ దళితవాడ ఎంపీ ఎలిమెంటరీ పాఠ శాలకు నాడు-నేడు పనుల్లో కేటాయించిన నిధులతో శుక్రవారం పనులకు శంకుస్థాపన చేశారు. సర్పంచ్ కొండవీటి వెంకటరమణ విజయలక్ష్మి ఆధ్వర్యంలో జరిగిన పూజా కార్యక్రమాలలో ముఖ్య అతిధులుగా ఎంపీపీ కొండేటి ఇందిర, జడ్పిటిసి రాజులపాటి పార్వతి పాల్గొని భూమి పూజ చేసి శంకుస్థాపన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ ఎన్. శివశంకరరావు, పెడసనగల్లు సర్పంచ్ కైతేపల్లి అన్నామణి, స్కూల్ కాంప్లెక్స్ చైర్మన్ నున్న సిద్ధేంద్ర ఓరియంటల్ హైస్కూల్ జెడ్పీ పాఠశాల హెచ్ఎం అన్నే లక్ష్మి కుమారి, తదితరులు పాల్గొన్నారు.

మనుషులంతా ఒక్కటే : తహసీల్దార్

విశాలాంధ్ర-పెద పారుపూడి : మనుషులంతా ఒకటేనని ఎటువంటి లింగ బేధం లేకుండా అందరూ సమానంగా ఉండాలని, తల్లిదండ్రులు తమ, తమ బిడ్డలను లింగవివక్షతో చూడకుండా అందరిని ఒకే రీతిగా పెంచి పెద్ద చేయా ల్సిన అవసరం ఎంతైనా ఉందని, తహసీల్దార్ వరుకూటి నాగభూషణం అన్నారు. పెదపారుపూడి గ్రామ వీధులలో వెలుగు ఏపిఎం వసంతరావు ఆధ్వర్యంలో శుక్రవారం ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ వైద్యులు డాక్టర్ డి. సాగరిక, మరో వైద్యులు డాక్టర్ వి. శారద పోలీస్ స్టేషన్ తొలి మహిళ ఎస్క్యూ పి.నాగకళ్యాణి, వెలుగు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

సమాజ శ్రేయస్సుకు పరితపించిన నాగేశ్వరరావు

ప్రజానాట్యమండలి రాష్ట్ర నాయకులు ఆర్. పిచ్చయ్య

విశాలాంధ్ర-చల్లపల్లి : సమాజ శ్రేయస్సు కోసం అద్దాడ దుర్గా నాగేశ్వరావు పరితపించే వారని ప్రజానాట్యమండలి రాష్ట్ర నాయకులు ఆర్ పిచ్చయ్య పేర్కొన్నారు. ఇటీవల మృతి చెందిన ప్రజానాట్యమండలి జిల్లా నాయకులు అద్దాడ దుర్గా నాగేశ్వరరావు సంస్మరణ సభ చల్లపల్లి మండలం వక్కలగడ్డలో శుక్రవారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన పిచ్చయ్య మాట్లాడుతూ ప్రజలపక్షాన పాలకులపై పోరాటం చేసేందుకు కళా ప్రదర్శనలను ఆయుధంగా చేసుకుని పోరాడిన ధీరుడు నాగేశ్వరావు అని కొనియాడారు. తాను నమ్మిన సిద్ధాంతం కోసం కడవరకు కమ్యూనిస్టు పార్టీ నాయకుడిగా, ప్రజానాట్యమండలి కళాకారుడిగా తన జీవితాన్ని ప్రజల కోసం అంకితం చేసిన మహోన్నత వ్యక్తి అని నివాళులర్పించారు. చల్లపల్లి జమీందారుకు వ్యతిరేకంగా వక్కలగడ్డలో ఎర్ర జెండాను పాతిన మొదటి కుటుంబం ఏ.డి.నాగేశ్వరావుదని గుర్తు చేశారు. ప్రస్తుత రాజకీయ పార్టీలు తమ గళాన్ని వినిపించడం కోసం సోషల్ మీడియాను, మీడియాను ఆయుధంగా వాడుకుంటున్నా రని అప్పట్లో తమ భావాన్ని ప్రజలకు చేరవేయడంలో కళలు ఎంతగానో ఉపయోగపడతాయని ఆనాడే నమ్మిన నాగేశ్వరరావు కళారంగాన్ని ఎంచుకొని ప్రజలను చైతన్యవంతం చేసే వారిని పేర్కొన్నారు.

సీపీఐ జిల్లా కార్యదర్శి నార్ల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ప్రస్తుత పరిణామాలలో ప్రజానాట్యమండలి కళాకారులు సైతం సోషల్ మీడియా నివేదికగా చేసుకొని ముందుకు సాగాల్సిన అవసరం ఉందన్నారు. కళనే తన ఊపిరిగా భావించి తుది శ్వాస వరకు కళాకారునిగా జీవించిన అద్దాడ నాగేశ్వరరావు జీవితం రాబోయే తరాలకు ఆదర్శం కావాలన్నారు. జిల్లాలో ప్రజానాట్యమండలిని బలోపేతం చేసేందుకు కమ్యూనిస్టు పార్టీ ప్రయత్నాలు మొదలు పెట్టిందని తెలిపారు. కళాకారుడిగా అక్షరాస్యత ఉద్యమాల్లో సేవ చేసి ప్రజలను చైతన్యం చేయటంలో నాగేశ్వరరావు ముందుండే వారాని కొనియాడారు. సందర్భానుసారం కళను ప్రదర్శించడం ఆయన నైజంగా ఉండేదని అన్నారు. కమ్యూనిస్టు పార్టీ ఉద్యమాలలో క్రియా శీలకంగా పనిచేసిన అద్దాడ తన పాటల ద్వారా ప్రజలను చైతన్యం చేసేవారన్నారు. కమ్యూనిస్టు పార్టీ తలపెట్టిన ప్రతి ఉద్యమంలోనూ ముందుండి నడిచేవారని, దివి తాలూకాలో జరిగిన అనేక భూ పోరాటాలలో కమ్యూనిస్టు పార్టీ నాయకులతో కలిసి క్రియాశీలకంగా పాల్గొన్నారని గుర్తు చేశారు. కమ్యూనిస్టు పార్టీ కుటుంబంలో పుట్టిన దుర్గా నాగేశ్వరరావు తండ్రి వారసత్వాన్ని పునికిపుచ్చుకున్నారని తెలిపారు. అనేక నాటకాలు, వీధి నాటికలు ప్రదర్శించి విప్లవ భావాలను ప్రజలకు చేరవేయడంలో ముందుండేవారన్నారు. సాంఘిక నాటకాలకు దర్శకత్వం వహించి స్వయంగా నటించారని గుర్తుచేశారు. పౌరాణిక నాటకాల ఆర్గనైజర్‌గా, మేకప్ మెన్‌గా ఎంతో ఖ్యాతి ఆర్జించారని వాపోయారు. ప్రజానాట్యమండలి ద్వారా ఎందరో శిష్యులను తయారుచేసి సమాజానికి అందించిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. సీపీఐ పామర్రు నియోజకవర్గ కార్యదర్శి దగాని సంగీతరావు, ప్రజానాట్యమండలి జిల్లా నాయకులు కోసూరు అప్పారావు, సీపీఎం నాయకులు యద్దనపూడి మధు, ఐఆర్డీఏ సభ్యులు పి వినయ్‌కుమార్, సింహాద్రి పద్మ, రిటైర్డ్ ఈఓపీఆర్డీ దాసి సీతారామరాజు, పామర్రు కళాపరిషత్ నిర్వాహకులు ఎన్టీఆర్, కమ్యూనిస్టు పార్టీ సీనియర్ నాయకులు రావి బాబురావు, దుర్గా నాగేశ్వరావుతో తమకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. ప్రజానాట్యమండలి హైదరాబాద్ సిటీ కార్యదర్శి మల్లుపెద్ది జగన్మోహన్‌రావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి మల్లుపెద్ది రత్నకుమారి, సీపీఐ అవనిగడ్డ నియోజకవర్గ సహాయ కార్యదర్శి హనుమానుల సురేంద్రనాథ్ బెనర్జీ, సీపీఐ సీనియర్ మల్లుపెద్ది బోసు, మల్లుపెద్ది లెనిన్, అల్లూరి బాబూరావు, మల్లుపెద్ది అజయ్‌బాబు, సిద్దా బత్తులవాసు, కొల్లూరు శ్రీధర్, సీపీఐ వక్కలగడ్డ గ్రామశాఖ కార్యదర్శి నక్క శ్రీను, విశ్వబ్రాహ్మణ సంఘ నాయకులు నడకుదురు లీలాబ్రహ్మేంద్ర, కేసనకుర్తి శరత్ బాబు తదితరులు పాల్గొన్నారు. తొలుత పార్టీ నాయకులు కార్యకర్తలు అద్దాడ దుర్గా నాగేశ్వరరావు చిత్రపటానికి పూలమాలలు వేసి విప్లవ జోహార్లు అర్పించారు.

సమస్యలపై దృష్టి సారించండి

విశాలాంధ్ర-మచిలీపట్నం: మచిలీపట్నం నియోజకవర్గ సమస్యలపై రెవెన్యూ అధికారులు దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్‌బాషా రెవెన్యూ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టర్ ఛాంబర్‌లో మచిలీపట్నం నియోజకవర్గ సమస్యలపై రెవెన్యూ అధికారులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్యే పేర్ని వెంకట్రామయ్య(నాని), డీఆర్వో ఎం.వెంకటేశ్వర్లు, ఆర్డీవో ఐ.కిషోర్, తహశీల్దార్ సునీల్ సమావేశంలో పాల్గొన్నారు. ఎమ్మెల్యే పేర్ని నాని తన నియోజకవర్గంలో ప్రజాసమస్యలు పరిష్కరించాలని కలెక్టర్‌ను కోరారు. జగనన్న సంపూర్ణ గృహహక్కు పథకం ఓటీఎస్‌పై అవగాహన కల్పించాలని అధికారులను కోరారు. ఓటీఎస్ పూర్తి స్వచ్ఛందమని ప్రజలకు స్పష్టం చేయాలన్నారు. రుణాలు మాఫీ చేస్తున్నామని, రిజిస్ట్రేషన్ ఉచితంగా చేస్తూ వారికి సంపూర్ణ హక్కులు వస్తాయని తెలిపారు. అవసరాలకు తాకట్టు పెట్టుకోవచ్చని, అమ్ముకునే హక్కు కూడా ఉంటుందని ప్రజలకు తెలియచేయాలన్నారు. ఓటీఎస్‌తో పేదలకు మంచి అవకాశం ప్రభుత్వం కల్పిస్తున్నట్లు నేటికి తెలియకపోవడం విచారకరమన్నారు. జగనన్న కాలనీల్లో మౌలిక సదుపాయాల కల్పన, ఇళ్ళ నిర్మాణ పనులు చురుగ్గా సాగేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. లబ్దిదారులు ఎంచుకున్న ఆప్షన్ 3 కింద ప్రభుత్వమే కట్టించనున్న ఇళ్ళనిర్మాణ పనులు ప్రారంభమయ్యేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

మౌలిక వసతులు లేని టిట్కో ఇళ్లు ఎలా పంపిణీ చేస్తారు : రావి

విశాలాంధ్ర-గుడివాడ : పేదలకు అన్ని మౌలికవసులతో అందించాల్సిన టిట్కో ఇల్లును వైసీపీ ప్రభుత్వం శ్మశానంగా మార్చి నేడు రంగులు పూసి ప్రజలను మోసం చేసేందుకు సిద్ధంగా ఉన్నారని మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు ఆందోళన వ్యక్తం చేశారు. శుక్రవారం మల్లాయిపాలెంలోని టిడ్కో ఫ్లాట్ల లే అవుట్‌లో లబ్ధిదారులతో కలిసి ఇదేం కర్మ అనే నిరసన కార్యక్రమాన్ని మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో టీడీపీ శ్రేణులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో టిడిపి నాయకులు పాల్గొన్నారు.

ఎక్కువ సభ్యత్వాలు ఉన్న టీడీపీ : కొల్లు రవీంద్ర

విశాలాంధ్ర-గుడివాడ : దేశంలోనే ఎక్కువ సభ్యత్వాలు కలిగిన ఏకైక పార్టీ తెలుగుదేశం పార్టీనే అని మాజీ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. శుక్రవారం స్థానిక బేతవోలు లోని వాసమాంబ రైస్‌మిల్లి వద్ద టిడిపి వాణిజ్యవిభాగపు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, సభ్యత నమోదు ఇన్‌చార్జి గొకవరుపు సునీల్ అధ్వర్యంలో గుడివాడ నియోజకవర్గంలో టిడిపి తెలుగు యువత నాయకులు సూరపనేని మహేశ్, వీర్ల శివా, మహ్మద్ ఇశాక్, చల్లమల్లశెట్టి వాసులను 500పైన సభ్యత్వాలు నమోదు చేసినందుకు మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావుతో కలసి మాజీ మంత్రి కొల్లు రవీంద్రలు ఘనంగా సత్కరిచారు. టీడీపి నాయకులు పాల్గొన్నారు.

ప్రత్యేక హోదా ప్రజల హక్కు



విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : రాష్ట్రానికి చట్ట ప్రకారం రావాల్సిన ప్రత్యేక హోదా, విభజన హామీల అమలు, వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి, రైల్వేజోన్, స్టీల్‌ఫ్యాక్టరీ, వంటి హామీలు పొందటం రాష్ట్ర ప్రజల హక్కు వాటిని సాధించటంలో అధికార వైసిపి, ప్రతిపక్ష టిడిపి,జనసేన పార్టీలు స్వార్థ రాజకీయాలు విడనాడి సంఘీటింతగా పోరాడితే మోదీ దిగిరాక తప్పదు,పేద ప్రజలకు కష్టం వస్తే ఒక్క కమ్యూనిస్టులు మాత్రమే అండగా నిబడుతున్నారని అటువంటి వారికి ప్రజలందరు అండగా నిలబడాలని ఆల్ ఇండియా జై హింద్ పార్టీ జాతీయ అధ్యక్షులు ఎన్.దశరధ రామిరెడ్డి పిలుపు నిచ్చారు. శుక్రవారం గాంధీనగర్ ప్రెస్‌క్లబ్‌లో ఆ పార్టీ అధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా అనే అంశంపై అఖిల పక్ష సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఎనిమిదేళ్లుగా అధికారంలో ఉన్న బిజెపి ఇప్పటి వరకూ రాష్ట్రానికి న్యాయం చేయకపోగా అధికారం ఇస్తే రెండేళ్లలో అభివృద్ధి చేస్తామని తప్పుడు ప్రకటనలు చేస్తోందని అన్నారు. సీపీఐ నాయకులు రాము మాట్లాడుతూ ఉత్తరాంధ్ర, రాయలసీమకు ఇస్తానన్న నిధులు, ప్రాజెక్టులు ఏవీ ఇవ్వకుండా బిజెపి నాయకులు రాష్ట్ర ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారన్నారు. ఈ సమావేశంలో ఆమ్‌ఆద్మీ నాయకులు జి.ఎస్.ఫణిరాజ్, కాంగ్రెస్ నాయకులు నరహారశెట్టి నరసింహరావు, టిడిపి నాయకులు పరిశపోగు రాజేష్, ఎమ్‌సిపిఐ(యు) ఖాదర్ భాషా,సయ్యద్ సలీం,టి.వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

విమానాశ్రయానికి భూములిచ్చిన రైతులకు న్యాయం చేయండి : వంశీ

విశాలాంధ్ర-మచిలీపట్నం: గన్నవరం విమానాశ్రయం విస్తరణకు భూములిచ్చిన రైతులకు న్యాయం చేయాలని గన్నవరం ఎమ్మెల్యే వల్లభనేని వంశీ కలెక్టర్ రంజిత్‌బాషాకు విజ్ఞప్తి చేశారు. కలెక్టర్ ఛాంబర్‌లో శుక్రవారం గన్నవరం నియోజకవర్గ సమస్యలపై రెవెన్యూ, ఆర్‌డబ్ల్యుఎస్, ఎపిఐఐసి అధికారులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్యే వంశీ, జేసీ మహేష్‌కుమార్ సమావేశంలో పాల్గొన్నారు. నియోజకవర్గంలో సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యే వంశీ కలెక్టర్‌కు వినతిపత్రం అందచేశారు. స్పందించిన కలెక్టర్ గన్నవరం నియోజకవర్గ సమస్యలపై అధికారులు తక్షణమే స్పందించాలని అధికారులను ఆదేశించారు. గన్నవరం మండలంలో 22ఎ నిషేధిత జాబితాలో భూముల వారికి అమరావతిలో ప్లాట్లు ఇచ్చినా రిజిస్ట్రేషన్ కావడం లేదని, సమస్యను పరిష్కరించాలని ఎమ్మెల్యే కోరారు. ఎక్స్ఛేంజ్ ఆఫ్ ల్యాండ్‌కు అనుమతి రావలసి ఉందని అధికారులు వివరించారు. ఎయిర్‌పోర్టు వద్ద వంతెన నిర్మించాల్సి ఉందని, బ్రహ్మలింగయ్య చెరువు లిఫ్ట్ డిజైన్ ఆమోదం పెండింగ్‌లో ఉందన్నారు. రామవరప్పాడు-బొమ్ములూరు మధ్య జాతీయ రహదారి ఇరువైపులా డ్రైనేజి సమస్య ఉందని, బైపాస్ కూడా వేస్తున్నారని వివరించారు. దానికి కూడా డ్రైనేజిలు, సర్వీసు రోడ్డు ఏర్పాటు చేయాలని కోరారు. మల్లవల్లి పారిశ్రామిక వాడలో భూములు ఇచ్చిన రైతుల్లో కొంతమందికి నష్టపరిహారం అందలేదని ఎమ్మెల్యే తెలుపగా సమస్య పరిష్కారానికి స్పెషల్‌డ్రైవ్ నిర్వహించి రైతుల నుండి అర్జీలు స్వీకరించామని అధికారులు తెలిపారు. రైతులు ఎవరైనా నష్టపరిహారం పొందకపోతే వారు తమ వద్ద గల పక్కా ఆధారాలతో ఆర్డీవోను కలసి సమర్పించాలని కలెక్టర్ సూచించారు. దీనిపై సమగ్ర నివేదిక సమర్పించాలని కలెక్టర్ గుడివాడ ఆర్డీవోను ఆదేశించారు. సమావేశంలో గుడివాడ ఆర్డీవో పద్మావతి, గన్నవరం, బాపులపాడు, ఉంగుటూరు మండలాల తహశీల్దార్లు పాల్గొన్నారు.

లంకపల్లిలో ఇసుక దోపిడీ!

విశాలాంధ్ర-పమిడిముక్కల: మండల పరిధిలోని లంకపల్లి వద్ద కృష్ణా నదిలో విచ్చలవిడిగా ఇసుక దోపిడీ చేస్తున్నారని లారీ యజమానులు ఆరోపిస్తున్నారు. లంకపల్లిలో శుక్రవారం ఇసుక రిచ్ నిర్వహిస్తున్న నిర్వాహకులు వద్దకు వెళ్లి లారీ యజమానులు ధరపై ప్రశ్నించగా టన్నుకు రూ.475 అమ్మాల్సి ఉండగా రూ.550 అమ్మడం ఏమిటని ప్రశ్నించారు. ప్రభుత్వ నిబంధనల మేరకే ఇసుకని టన్నుకి రూ.475 అమ్ముతున్నామని పై రూ.75 లిఫ్టింగ్ ఛార్జీలని సమాధానం ఇచ్చారు. లారీకి 30 టన్నులు ఇసుక ఉండగా 18 టన్నులతోనే వే బిల్లులు ఇవ్వటం ఏమిటని ప్రశ్నించారు. ఇసుక మొత్తం నిబంధన లేకుండా తరలిస్తున్నారని, ఈ విధంగా దోపిడీ చేయటం అన్యాయమని ఇలాగే కొనసాగితే కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్తామని లారీ యజమానులు తెలిపారు. లంకపల్లి ఇసుక రిచ్‌లో విచ్చలవిడిగా తవ్వకాలు జరపడంతో తమ భూములకు స్మశానాలకు ప్రమాదం లేకుండా లేబర్ ఫీల్డ్ కో-ఆపరేటివ్ సొసైటీ సభ్యులు సీ. రమేష్ సి నాగేశ్వరరావు ఎం సోమయ్యలు తహసీల్దార్, ఎమ్మెల్యేలకి ఫిర్యాదు చేశారు. దీనిపై ఇసుక ఎవరు తవ్వుతున్నారనేది సమాచారం లేదని సదరు సొసైటీ భూములకు ఇబ్బంది లేకుండా సరిహద్దులు నిర్ణయించాలని స్థానిక సర్పంచ్ వేముల రత్నకుమారి, తహసీల్దార్ రాజ్యలక్ష్మికి ఎమ్మెల్యే అనిల్ కుమార్‌కి వినతి పత్రం ఇచ్చారు. దీనిపై తహసీల్దార్ రాజ్యలక్ష్మి గ్రామ రెవెన్యూ అధికారిని ఇసుక రిచ్ వద్దకు పంపగా ఎవరికి సమాధానం చెప్పాల్సిన పనిలేదని మీకేమైనా కావాల్సి వస్తే ఆర్డీఓ, కలెక్టర్‌కి చెప్పుకోండని నిర్వాహకులు తెలపడంతో చేసేదిలేక ఆ తవ్వకాలపై సరైన సమాచారం లేదని తహసీల్దార్ రాజ్యలక్ష్మి ఎమ్మెల్యేకి వివరించారు. ఈ ఇసుక లారీలతో రోడ్లన్నీ ధ్వంసం అవుతున్నాయని బైకులు నడపలేకపోతున్నామని ఆయా గ్రామ ప్రజలు వాపోతున్నారు.

పథకాలు ప్రకటనలకే పరిమితం

విశాలాంధ్ర-గుడ్లవల్లేరు: మండలంలో రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు కేవలం ప్రకటనలకే పరిమితమేతున్నాయని లబ్దిదారులు ఆందోళన చెందుతున్నారు. నవరత్నాలలో భాగంగా ఉన్న జగనన్న గృహనిర్మాణం ఓ ప్రహసనంగా మారిందనీ, వివిధ వర్గాలకు చెందవలశిన ఇతర పథకాలు కూడ సాంకేతిక కారణాలు చూపుతూ కొన్నింటి నిరద్దు చేస్తున్నారని వారు వాపొతున్నారు.

రేపు మెగా వైద్య శిబిరం

విశాలాంధ్ర-మచిలీపట్నం టౌన్ : పెద్దశ్వర్ హార్ట్ కేర్ సెంటర్, లైన్స్ క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో ఈనెల 27న నిర్వహించే ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు లయన్స్‌క్లబ్ మచిలీపట్నం అధ్యక్షులు ఉప్పల శివరామకృష్ణ ప్రసాద్ తెలిపారు. గురువారం స్థానిక విశ్వకర్మభవన్లో ఆయన మాట్లాడుతూ మచిలీపట్నంలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సత్యనారాయణరావు, పి ప్రభా కర్‌రావు, జి ప్రసాద్, పి పవన్‌కుమార్, రూపేష్, దుర్గారావు, చిరంజీవి, పళ్లెం వీరస్వామి, పళ్లెం నరసింహారావు తదితరులు పాల్గొన్నారు. పెద్దశ్వర్ హార్ట్ కేర్ సెంటర్, లైన్స్ క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు లయన్స్‌క్లబ్ మచిలీపట్నం అధ్యక్షులు ఉప్పల శివరామకృష్ణ ప్రసాద్ తెలిపారు.

విద్యార్థులకు ఆబ్జెక్టివ్ టెస్ట్

విశాలాంధ్ర-కూచిపూడి : స్థానిక వీఎస్ఆర్ ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాలలో శుక్రవారం సోషల్, సైన్సెస్ విభాగాలు, కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్.మాధవి ఆధ్వర్యంలో కళాశాల పొలిటికల్ డాక్టర్ ఎం సుందర్‌రావు అధ్యక్షతన విద్యార్థులకు రాజ్యాంగ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని 'భారత రాజ్యాంగం'పై ఆబ్జెక్టివ్ పరీక్ష నిర్వహించారు. కళాశాల చరిత్ర అధ్యాపకుడు కెప్టెన్ ఆర్ వెంకయ్య, కళాశాల రాజనీతి విభాగ అధ్యాపకుడు డాక్టర్ ఎం.సుందరరావు పాల్గొన్నారు.

సబ్‌కలెక్టర్ అవతారమెత్తిన మహామాయగాడు!

విశాలాంధ్ర-గన్నవరం : సబ్‌కలెక్టర్ అవతారంలో అమాయక ప్రజల నుండి లక్షలు దండుకున్న కేటుగాడు. గన్నవరం పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం విజయవాడ చిట్టినగర్‌లో నివాసం ఉండే పిల్లా వెంకట రాజేంద్ర గుంటూరు జిల్లాలోని సీఆర్‌డీఏలో పనిచేస్తూ సబ్‌కలెక్టర్ పేరుతో ఉద్యోగాలు ఇప్పిస్తానని డబ్బులు వసూళ్ళు చేస్తున్నాడని తెలిపారు. ఇలా అనేక మంది దగ్గర సుమారు రూ.70 నుండి 80 లక్షలు వసూళ్లు చేశాడని తెలిపారు. నకిలీ ఐడీ కార్డులు సృష్టించి, ఉద్యోగాలు ఇప్పిస్తానని మహిళల నుంచి భారీగా డబ్బులు వసూళ్లు చేశాడని ఆరోపణలు ఉన్నాయని, ఒక మహిళా బాధితురాలు పక్కా ప్రణాళికతో గన్నవరం పిలిపించి మోసగాడిని పట్టుకునేందుకు సహకరించిందని, ఆమె ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని గన్నవరం సీఐ తెలిపారు.

బ్యాగు అప్పగింత

విశాలాంధ్ర-మచిలీపట్నం: విజయవాడ నుంచి మచిలీపట్నానికి ప్రైవేట్ వాహనంలో ప్రయాణించిన వ్యక్తి అందులో పోగొట్టుకున్న బ్యాగును ఆర్.పేట పోలీసులు సాంకేతికత సాయంతో అందచేశారు. మచిలీపట్నంకు చెందిన గోపి గురువారం విజయవాడ నుంచి మచిలీపట్నంకు ప్రైవేట్ వాహనంలో వచ్చాడు. కోనేరుసెంటర్‌లో దిగిపోయిన గోపి బ్యాగును కారులో మరచిపోయాడు. దిక్కుతోచని స్థితిలో ఆర్.పేట పోలీసులను ఆశ్రయించగా సిఐ కొండయ్య సిసి కెమెరా పుటేజ్‌ను పరిశీలించారు. వాహనానికి సంబంధించిన వివరాలు లభించకపోవడంతో వెంటనే కంకిపాడు ఎస్ఐ లక్ష్మిని సాయం కోరారు. టోల్‌గేట్ దగ్గర సిసి కెమెరా పుటేజ్‌ను చెక్ చేయగా గోపి తాను ప్రయాణించిన వాహనాన్ని గుర్తించాడు. జిల్లా రవాణా శాఖాధికారి సీతాపతి మరియు సిబ్బంది వాహన వివరాలను ట్రేస్ అవుట్ చేసి తెలియచేయగా వాహన డ్రైవర్‌ను కలసి గోపి వస్తువులను సురక్షితంగా అందచేశారు. తన వస్తువులను సురక్షితంగా అందించిన ఆర్.పేట సిఐ కొండయ్యకు, కంకిపాడు ఎస్ఐ లక్ష్మికి, జిల్లా రవాణా శాఖాధికారి సీతాపతికి గోపి కృతజ్ఞతలు తెలిపాడు.

వ్యాసరచన పోటీల్లో ...
త్రివేణి విద్యార్థి ప్రతిభ

విశాలాంధ్ర-గుడివాడ : ఇటీవల సప్తగిరి గ్రామీణ బ్యాంక్ నిర్వహించిన అవినీతి నిర్మూలనకు మార్గదర్శకాలు అనే అంశంపై వాసరచన పోటీలలో త్రివేణి పబ్లిక్ స్కూల్ విద్యార్థులు కె.వెంకటశేషసాయి మెదటి, కె.ప్రసన్న ద్వితీయ, జె.సత్యకృష్ణ తృతీయ, పి.ముంజులత, నాల్గవ బహుమతులు సాధించడం అభినందనీయమాని పాఠశాల డైరెక్టర్ ఎన్.శివశంకర్ అన్నారు. శుక్రవారం స్థానిక త్రివేణి పబ్లిక్ స్కూల్‌లో బహుమతులు సాధించిన విద్యార్థులను అభినందించే కార్యక్రమాని నిర్వహించి విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ మేనేజర్ కె.రాజశ్రీనివాస్, రాజశేఖరరెడ్డి, విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర ఎన్టీఆర్ జిల్లా

తక్కువ పెట్టుబడితో
అధిక దిగుబడులు
సున్నావడ్డీ రుణాలపై రైతులకు అవగాహన కల్పించండి : కలెక్టర్

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) : వ్యవసాయ పంటల్లో శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానాన్ని అనుసరించి రైతులు తక్కువ పెట్టుబడులతో అధిక దిగుబడులు సాధించేలా చర్యలు తీసుకోవడంతో పాటు, సున్న వడ్డీ పంట రుణాలను సద్వినియోగం చేసుకునేలా రైతాంగాన్ని చైతన్యపర్చాలని జిల్లా కలెక్టర్ ఎస్.ఢిల్లీరావు ఆదేశించారు. స్థానిక కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో శుక్రవారం కలెక్టర్ అధ్యక్షతన జిల్లా వ్యవసాయ సలహా మండలి సభ్యుల సమావేశం జరిగింది. జిల్లాలో 15 వేల 446 మంది రైతులు సున్నవడ్డీ పంట రుణాలు తీసుకున్నారన్నారు. రబీలో 8,440 మంది రైతులకు రూ.2 కోట్ల 16 లక్షలు ఖరీఫ్‌లో 7006 మంది రైతులకు రూ.1కోటి 83 లక్షలు కలిపి రూ.3.99 కోట్లు ప్రభుత్వం వడ్డీ రూపంలో విడుదల చేసినట్లు తెలిపారు. అగ్రికల్చర్ అడ్వైజరీ బోర్డు చైర్మన్ డి.దామోదరరెడ్డి, జిల్లా వ్యవసాయ శాఖాధికారి ఎం.విజయభారతి, ఉద్యానవన శాఖాధికారి ఏడీ బాలజీకుమార్, పశు సంవర్థక శాఖాధికారి కె.విద్యాసాగర్, ఏపీఎంఐపీ పీడీ సుభాని, జిల్లా పట్టు పరిశ్రమాధికారి ఎస్.సత్యనారాయణ, మార్క్‌ఫెడ్ జిల్లా మేనేజర్ నాగమల్లిక పాల్గొన్నారు.

జగనన్న ఇంటికీ రూ.5లక్షలు ఇవ్వాలి

జిల్లా జనరల్‌బాడీ సమావేశ నిర్ణయాలను విడుదల చేసిన సీపీఐ జిల్లా కార్యదర్శి సీహెచ్.కోటేశ్వరరావు

విశాలాంధ్ర-విజయవాడ : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న కాలనీ ఇళ్ల నిర్మాణానికి రూ.1.80 లక్షలతో లబ్ధిదారులు అష్టకష్టాలు పడుతున్నారని, ఐరన్, సిమెంట్, ఇసుక, కూలి అందనంత ఎత్తుకు పెరిగాయని, ఈ పరిస్థితుల్లో ఒక్కొక్క ఇంటికి కనీసం రూ.5 లక్షలైనా కేటాయించి ప్రభుత్వమే స్వయంగా నిర్మించాలని లేదా లబ్ధిదారునికి రూ.5 లక్షల ఆర్థిక సాయం చేయాలని గురువారం జి.కొండూరు మండలం చెవుటూరులో జరిగిన సీపీఐ ఎన్టీఆర్‌జిల్లా అన్ని స్థాయిల శాఖా కార్యదర్శుల జనరల్ బాడీ సమావేశం ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిందని సీపీఐ ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి సీహెచ్.కోటేశ్వరరావు తెలిపారు.

జనరల్ బాడీ సమావేశం చేసిన నిర్ణయాలను శుక్రవారం విజయవాడలోని సీపీఐ కార్యాలయం నుంచి పత్రికా ప్రకటన విడుదల చేశారు. జగనన్న కాలనీలో ఇళ్లను నిర్ణీత కాలంలో పూర్తి చేసేటట్లు తగిన చర్యలు తీసుకోవాలని, అలాగే కాలనీలలో మౌలిక వసతులు విధిగా కల్పించా లని ప్రభుత్వాన్ని కోరారు. టిడ్కో ఇళ్లను మౌలిక సౌకర్యాలతో పూర్తి చేసి తక్షణమే లబ్ధిదారులకు అప్పజెప్పాలన్నారు. చింతలపూడి, వేదాద్రి, మునేరు ఎత్తిపోతల పథకాలను పూర్తి చేసి ఎన్టీఆర్ జిల్లాలో వ్యవసాయాభివృద్ధికి తోడ్పడాలన్నారు. ప్రపంచాన్ని వేధిస్తున్న చెత్త సమస్య విజయవాడ నగరంతో సహా జిల్లాను వణికిస్తుందని ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం కోసం తగిన చర్యలు చేపట్టి ప్రజారోగ్యాన్ని కాపాడాలన్నారు. ఎ.కొండూరు మండలంలోని కిడ్నీ బాధిత ప్రాంతాల న్నింటికి పైపులైన్ నిర్మాణం చేపట్టి కృష్ణానీటిని రక్షిత మంచినీటి సరఫరా పథకం ద్వారా తాగునీరు అందించాలన్నారు. అనేక సమస్యలతో కొట్టుమిట్టాడుతున్న రైతాంగాన్ని తగిన సహాయ సహకారాల నందించాలని కోరారు. ప్రభుత్వ రంగాలలో కాంట్రాక్టు లేబర్ విధానాన్ని రద్దు చేసి చట్టపరిధి ఆ కార్మికులందరినీ పర్మినెంటు చేయాలన్నారు. దశాబ్దాలుగా పేదల అనుభవంలో ఉన్న అన్ని రకాల ప్రభుత్వ భూములకు పట్టాలు ఇవ్వాలన్నారు. పడావుగా ఉన్న అన్యాక్రాంతమైన ప్రభుత్వ భూములను భూమిలేని నిరుపేదలకు పంచాలని డిమాండ్ చేశారు. రూ.600 కూలీతో ఉపాధి హామి పథకాన్ని సక్రమంగా అమలు చేయాలన్నారు. పారిశ్రామిక వాడలతో కాలుష్యనివారణకు సత్వర చర్యలు చేపట్టాలన్నారు. ఇంకా అనేక ప్రజాసమస్యలపై చర్చలు జరిపి ఈ సమస్యల పరిష్కార దిశగా ఉద్యమాలకు రూపకల్పన చేసి పోరాటాలకు ప్రజలను సన్నద్ధం చేసేందుకు పార్టీ శ్రేణులు సమాయత్తం కావాలని సూచించారు. ఆ దిశగా వ్యూహాలను ఈ సమావేశం రూపొందించడం జరిగిందన్నారు. సీపీఐ జాతీయ మహాసభలు ఇచ్చిన పిలుపు మేరకు జిల్లాలో పార్టీ శాఖలను, సభ్యత్వాలను పెంచేందుకు పార్టీ అనుబంధ ప్రజా సంఘాలన్నింటిని బలోపేతం చేసేందుకు తగిన కృషి జరగాలని సమావేశం నిర్ణయించటం జరిగిందని సీహెచ్.కోటేశ్వరరావు వివరించారు.

ఏపీ ఎన్‌జివో అసోసియేషన్ నగరశాఖ ఎన్నికలకు నోటిఫికేషన్

విశాలాంధ్ర-విజయవాడ,(గాంధీనగర్) : ఏపీఎన్‌జీఓ అసోసియేషన్ నగరశాఖ ఎన్నికలకు డిసెంబర్ 3న నామినేషన్లను స్వీకరించి 13వ తేదీన ఎన్నికలు నిర్వహించేందుకు ఏపీఎన్‌జీఓ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు ఏ విద్యాసాగర్ శుక్రవారం నోటిఫికేషన్ విడుదలచేశారు. ఏపీఎన్‌జీఓ నగరశాఖలో ఒక అధ్యక్ష పదవి, ఒక సహాధ్యక్ష పదవి, నాలుగు ఉపాధ్యక్ష పదవులు ఒక కార్యదర్శి, ఒక కార్యనిర్వహక కార్యదర్శి, నాలుగు సంయుక్త కార్యదర్శులు, ఒక మహిళా సంయుక్త కార్యదర్శి, ఒక కోశాధికారి, మూడు డిఇసి మెంబర్ల పదవులకు ఎన్నికలకు డిసెంబర్ 13వ తేదిన ఎన్నికలు, డిసెంబర్ 3 ఉదయం 10 నుండి 12 గంటల వరకు గాంధీనగర్లోని ఏపీఎన్‌జీఓహోమ్‌లో నామినేషన్లు స్వీకరిస్తారని అన్నారు. అనంతరం నామినేషన్లను పరిశీలించి అర్హత గల నామినేషన్ జాబితాను సిద్ధం చేస్తామన్నారు. సాయంత్రం 4 గంటల వరకు నామినేషన్ ఉపసంహరణ గడువును నిర్ధారిస్తారన్నారు. సా.5 గంటలకు పోటీలలో ఉన్న అభ్యర్థుల జాబితాను ప్రకటిస్తామన్నారు. 13వ తేది ఉదయం 9 నుండి 4 గంటల వరకు ఎన్నికల నిర్వహిస్తామని అనంతరం కౌంటింగ్ చేసి గెలిచిన అభ్యర్థులను ప్రకటిస్తారన్నారు. పోటీలలో పాల్గొనే అభ్యర్థులు ఒక్కొక్క పదవికి రూ.500 నామినేషన్ రుసుం కింద చెల్లించాలని, నామినేషన్ రుసుం తిరిగి ఇవ్వరన్నారు. ఏపీఎన్‌జీఓ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి ఎండి ఇక్బాల్ ఎన్నికల అధికారిగా, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ బి. సతీష్ కుమార్ సహాయ ఎన్నికల అధికారిగా, జిల్లా సహ అధ్యక్షులు సిహెచ్ శ్రీరామ్ ఎన్నికల పర్యవేక్షకులుగా వ్యవహరిస్తారని ఆయన తెలిపారు.

ఆధునీకరణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలి

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : నగరంలో జరుగుతున్న ఆధునీకరణ పనులు వేగవంతం చేయాలని నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి సూచించారు. స్థానిక కె.బి.యన్ కాలేజీలో నిర్మిస్తున్న సి.సి.రోడ్డు పనులను మేయర్ శుక్రవారం కాంట్రాక్టర్లతో కలిసి పరిశీలించారు. పనులు జరుగుతున్న తీరు, ఎదురవుతున్న ఇబ్బందులు అధికారులను అడిగి తెలుసుకున్నారు. కాంట్రాక్టు వర్కర్లను, యంత్రాలను అధికంగా పెట్టి పనులు త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులు, కాంట్రాక్టర్లకు సూచించారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు, కాంట్రాక్టులు పాల్గొన్నారు.

కానిస్టేబుల్‌కు సీపీ అభినందన

విశాలాంధ్ర-విజయవాడ (క్రైమ్): ప్రధాన మంత్రి లైఫ్ సేవింగ్ మెడల్ తీసుకున్న కానిస్టేబుల్‌ను ఎన్టీఆర్ జిల్లా పోలీస్ కమిషనర్ కాంతిరాణా అభినందించారు. ఐదేళ్ల క్రితం భవానీపురంలోని డ్రైనేజీ మ్యాన్ హోల్‌ను శుభ్రం చేయడానికి వెళ్లిన ముగ్గురు ఊపిరిరాడ అపస్మారక స్థితిలో ఉన్నారు. సమాచారం అందుకున్న కానిస్టేబుల్ యండీ.మస్తాన్ తాడు సహాయంతో లోపలికి వెళ్లి ముగ్గురిని బయటకు తీశాడు. అందులో ఒకరి ప్రాణాలను కాపాడాడు. ఈనేపథ్యంలో ప్రధాన మంత్రి లైఫ్ సేవింగ్ మెడల్‌కు ఎంపికయ్యాడు. ఈమేరకు సీపీ కాంతిరాణా అభినందించారు.

వెలంపల్లి ఘన సత్కారం

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): ఎమ్మెల్యే వెలంపల్లి శ్రీనివాసరావుకు 54వ డివిజన్ కార్పొరేటర్ అర్షద్, జిల్లా మాజీ వక్ఫ్‌బోర్డ్ సభ్యుడు అహ్మద్ సత్కరించారు. ఎన్టీఆర్ జిల్లా వైసీపీ అధ్యక్షుడిగా పార్టీ నియమించింది. ఈక్రమంలో పాహాడీవీధిలో గడపగడప కార్యక్రమంలో అర్షద్, అహ్మద్ రాధా, గోపాలకృష్ణుడు చిత్రపటాన్ని అందించి సత్కరించారు.

ఘనంగా గ్యార్మీ వేడుకలు

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): విజయవాడ భవానిపురం లో ఏ. క్యూ. రజా కమిటీ అధ్యక్షులు షేక్ గయాజుద్దీన్ (బజా) ఆధ్వర్యంలో 16వ గ్యార్మీ వేడుకలు కార్యక్రమం ఘనంగా జరిగింది. జండా చెట్టు వద్ద ముస్లిం సోదరులు గ్యార్మీ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా గయాజుద్దీన్ మాట్లాడుతూ 350 సంవత్సరాల చరిత్ర గల జండా చెట్టు వద్ద గ్యార్మీ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో 41వ డివిజన్ కార్పొరేటర్ ఎండి ఇర్ఫాన్, జనసేన నగర నాయకులు అమ్మిశెట్టి వాసు, ముస్లిం ప్రముఖులు పాల్గొన్నారు. కార్యక్రమంలో షేక్.మాసూ, సయ్యద్ అలీ, తదితరులు పాల్గొన్నారు.

విశ్రాంత అధికారి పద్మారావు మృతి

విశాలాంధ్ర-విస్సన్నపేట టౌన్: అగ్నిమాపకశాఖ విస్సన్నపేట విశ్రాంత అధికారి బి.పద్మారావు(72) శుక్రవారం మృతి చెందారు. ఆయన కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నట్లు కుటుంబసభ్యులు తెలిపారు. విజయవాడకు చెందిన విస్సన్నపేట అగ్నిమాపకశాఖ కార్యాలయం ప్రారంభంలో ఇక్కడ అధికారిగా వ్యవహరించి, పదవీవిరమణ పొంది, ఇక్కడే స్థిరపడ్డారు. పద్మారావు మృతి సమాచారం తెలిసిన అగ్నిమాపకశాఖ ఉద్యోగులు, అధికారులు, స్థానికులు ఆయన మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు.

మధ్యాహ్న భోజన పథకం ఆకస్మిక తనిఖీ

విశాలాంధ్ర-గంపలగూడెం : మేడూరు, సత్యాలపాడు గ్రామాల్లోని పాఠశాలల్లోని మధ్యాహ్న భోజన పథకాన్ని శుక్రవారం ఆకస్మిక తనిఖీ చేశారు. విద్యార్థులకు మెనూ ప్రకారం ఆహార పదార్థాలను అందించాలని వంట ఏజెన్సీలను ఆదేశించారు. మేడూరులో నిర్మిస్తున్న సచివాలయ, రైతు భరోసా కేంద్ర భవనాల నిర్మాణాలను ఎండిఓ పరిశీలించారు.

ట్రాక్టర్ బోల్తా పడి డ్రైవర్ మృతి

విశాలాంధ్ర-తిరువూరు: అదుపుతప్పి ట్రాక్టర్ బోల్తా పడి డ్రైవర్ దుర్మరణం చెందిన ఘటన కొమిరెడ్డిపల్లిలో శుక్రవారం జరిగింది. వావిలాలకు చెందిన ట్రాక్టర్లో ధాన్యం లోడును కొమ్మిరెడ్డిపల్లి రైస్‌మిల్లులో దింపి తిరిగి వెళ్తూ మలుపులో అదుపుతప్పి పల్టీకొట్టింది. ఈ ప్రమాదంలో ట్రాక్టర్ దుగ్గిరాల రాంబాబు (35) తీవ్రంగా గాయపడ్డాడు. ట్రాక్టర్‌ను ప్రోక్రెయంతో తొలగించి రాంబాబును ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గ మధ్యంలో మృతి చెందాడు. తిరువూరు సెక్టార్-1 ఎస్ఐ దుర్గ ప్రసాద్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

దివ్యాంగుడిపై బ్లేడ్ బ్యాచ్ దాడి

విశాలాంధ్ర-విజయవాడ (క్రైమ్): అజిత్‌సింగ్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో దివ్యాంగుడిపై బ్లేడ్ బ్యాచ్ సభ్యుడు శుక్రవారం దాడిచేశాడు. వివరాల ప్రకారం న్యూరాజరాజేశ్వరిపేటకు చెందిన అప్పలనాయుడు(35) కార్పెంటర్‌గా పనిచేస్తున్నాడు. పదేళ్ల క్రితం ఓ రోడ్డు ప్రమాదంలో ఒక కాళ్ళు పోగుట్టుకున్నాడు. అప్పటి నుండి ప్లాస్టిక్‌కాలుతో నడుస్తున్నాడు. న్యూరాజరాజేశ్వరిపేటలోని ఓ టీస్టాల్ వద్ద అప్పనాయుడు ఉండగా అదే ప్రాంతానికి చెందిన కిశోర్ రూ.200 అడిగాడు ఇవ్వలేదని కోపంతో చేతిలో ఉన్న బ్లేడ్‌తో పొట్టభాగంలో కోశాడు. రక్తపు గాయాలైన అప్పలనాయుడిని స్థానికులు వెంటనే 108 సహాయంతో ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ఈ మేరకు పోలీసులు బాధితుడి వద్ద నుండి వివరాలను సేకరించి కిషోర్ కోసం గాలిస్తున్నారు.

రాజ్యాంగ దినోత్సవం వ్యాసరచన పోటీలు

విశాలాంధ్ర-పెనుగంచిప్రోలు : స్థానిక మథర్ థెరిస్సా ఫౌండేషన్ గుమ్మడిదుర్రు ఆధ్వర్యంలో 'భారత రాజ్యాంగ' దినోత్సవాన్ని పురష్కరించుకొని 8, 9, 10 తరగతుల విద్యార్థులకు 'భారత రాజ్యాంగం - అంబేద్కర్ పాత్ర' అనే అంశంపై వ్యాసరచన పోటీలు బాలుర హైస్కూల్‌లో నిర్వహిస్తారన్నారు.

రాజ్యాంగ దినోత్సవ ఏర్పాట్లు పరిశీలించిన కమిషనర్

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : స్థానిక తుమ్మలపల్లి కళాక్షేత్రంలో నవంబరు 26న రాజ్యంగ దినోత్సవం సందర్భంగా నిర్వహింస్తూన్న కార్యక్రమ ఏర్పాట్లను నగరపాలకసంస్థ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ శుక్రవారం పరిశీలించారు. సీఎం జగన్ మోహన్‌రెడ్డి, గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్ ఈ కార్యమానికి హాజరవుతున్నట్లు తెలిపారు. అవసరమైన ఏర్పాట్లు, పనులు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రధాన, అంతర్గత రోడ్లులో పారిశుధ్య నిర్వహణ విధానం, సైడ్ డ్రెయిన్లలో మురుగు నీటి పారుదల విధానం పరిశీలించి అధికారులకు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. ఈ పర్యటనలో అదనపు కమిషనర్ ఎం.శ్యామల, ఏ.డి.హెచ్ శ్రీనివాసు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాసు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

రూ.13.37 కోట్లతో అభివృద్ధి పనులు

విశాలాంధ్ర-కంచికచర్ల : జల జీవన్ మిషన్‌తో ఇంటింటికి కుళాయి ఏర్పాటు చేసే సదుద్దేశంతో ప్రభుత్వం కంచికచర్ల మండలానికి రూ.13.37 కోట్లు మంజూరు చేసిందని ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్ మోహన్‌రావు అన్నారు. ప్రజల తాగునీటి అవసరాలు తీర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిశ్చయంతో ఉందని తెలిపారు. మండలం సర్వసభ్య సమావేశం మండల పరిషత్ అధ్యక్షులు షేక్ మలక్ బషీర్ అధ్యక్షతన శుక్రవారం జరిగింది. ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే మాట్లాడుతూ కంచికచర్ల మండల పజల తాగునీటి అవసరాలు తీర్చేందుకు ఇంటింటికి కుళాయి ఏర్పాటు చేయాలని ప్రభుత్వం సంకల్పించిందని, మంజూరైన నిధులతో కుళాయిలు, కొత్త పైపు లైనులు, ఓవర్ హెడ్ ట్యాంకులు, బోర్లు, రిపేర్లు ఏర్పాటు చేస్తారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులందరికీ సమీకృత ఆహారం అందించాలనే లక్ష్యంతో మధ్యాహ్న భోజనం మెనూ ను మార్చిందన్నారు. పాఠశాలలో విద్యార్థులందరూ మధ్యాహ్న భోజన పథకంలో భుజించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఎంపీపీ షేక్ మలక్ బషీర్ మాట్లాడుతూ సర్వసభ్య సమావేశానికి అధికారులు అందరూ తప్పనిసరిగా హాజరు కావాలని, అధికారులందరూ తమ శాఖలపై సమీక్ష నిర్వహించేందుకు విధిగా అభివృద్ధిపై నివేదిక అందించాలని కోరారు. కంచికచర్ల మండల పరిషత్ షాపింగ్ కాంప్లెక్స్‌కు బహిరంగ వేలం నిర్వహించి ప్రభుత్వానికి ఆదాయం పెంచేలా చూడాలని ఎంపీటీసీ బత్తె ఉదయ్ కిరణ్ సభలో ప్లే కార్డ్ ప్రదర్శిస్తూ నిరసన తెలిపారు. తక్కువ అద్దెలు రావటం వల్ల ఆదాయానికి గండి పడుతుందన్నారు. ఈ విషయాన్ని అజెండాలో పెట్టాలని డిమాండ్ చేశారు. దీనికి స్పందించిన మండల పరిషత్ ఉపాధ్యక్షుడు బండి మల్లిఖార్జునరావు మాట్లాడుతూ 1989లో అప్పటి మండల ప్రజా పరిషత్ ఆమోదంతో సీల్డ్ టెండర్‌తో షాపులు దక్కించు కున్న వారు చెల్లించిన డిపాజిట్ సొమ్ముతో కాంప్లెక్స్ నిర్మాణం చేశారన్నారు. అప్పటి నుండి ప్రతీ మూడేళ్ల కొకసారి 10 శాతం అద్దె పెంచి వారికే షాపులు కేటాయించే షరతులతో అప్పటి పాలకవర్గం అద్దె ఒడంబడిక రాతపూర్వకంగా నిర్ణయించిందన్నారు. జెడ్పీటీసీ వేల్పుల ప్రశాంతి మాట్లాడుతూ కొంతమంది అధికారులు నిర్లక్ష్యంగా వ్యవరిస్తున్నారని సమావేశంలో ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ యల్ చిట్టిబాబు, వ్యవసాయ శాఖ అధికారి విజయకుమార్, ఇంఛార్జ్ ఎంపీడీవో కె బాల శంకరరావు, మండల పరిషత్ ఉపాధ్యక్షులు వెలగలేటి మాధవి, డి ఎల్ డి ఓ కొడాలి అనురాధ, తహసీల్దార్ రాజకుమారి, హౌసింగ్ డీఈ వీరభద్రయ్య, సర్పంచ్ వేల్పుల సునీత, హౌసింగ్ ఏఈ నరసింహారావు, ఆర్ డబ్ల్యు ఎస్ ఏఈ వి. సాయి శ్రీ లక్ష్మి, పీఆర్ ఏఈ రవికుమార్ వివిధ శాఖల అధికారులు, సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

ముమ్మరంగా రోడ్డు నిర్మాణ పనులు

విశాలాంధ్ర-వత్సవాయి: అభివృద్ధి పనులలో భాగంగా రోడ్డు నిర్మాణ పనులను రాష్ట్ర ప్రభుత్వ విప్, జగ్గయ్యపేట ఎమ్మెల్యే సామినేని ఉదయభాను పరిశీలించారు. శుక్రవారం డిఎంఎఫ్ నిధులు రూ.1 కోటితో భీమవరం గ్రామాల మధ్య గల 800 మీటర్ల బీటీ రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించి, రోడ్డు నిర్మాణ పనులను వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ వైఎస్ఆర్ సీపీ నాయకులు రంగారెడ్డి కో ఆప్షన్ సభ్యులు హుస్సేన్, న్యాయవాది రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

మహిళలపై హింసను వ్యతిరేకిస్తూ సంతకాల సేకరణ

విశాలాంధ్ర-తిరువూరు: ఢిల్లీ తదితర రాష్ట్రాలలో మహిళలపై జరుగుతున్న హింసాత్మక సంఘటనకు నిరసనగా తిరువూరులో ఐడియా సేవా సంస్థ ఆధ్వర్యంలో శనివారం సంతకాల సేకరణ చేశారు. మహిళలపై హింసకు తాము వ్యతిరేకమంటూ పలువురు న్యాయవాదులు, పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు సంతకాలు చేశారు. మహిళలపై దాడులు, అత్యాచార, హత్యా సంఘటనల నిరోధానికి ప్రభుత్వాలు కట్టుదిట్టంగా చర్యలు తీసుకోవాలని కోరారు. మహిళలపై అత్యాచారాలకు నిరసనగా ఐద్వా ఆధ్వర్యంలో స్థానిక అక్షర, నాగార్జున డిగ్రీ కళాశాల విద్యార్థులు రేగుచెట్టు సెంటర్లో మానవహారం నిర్వహించారు. సానికొమ్ము కుమారి, పంతంగి తులసి రాణి తదితరులు పాల్గొన్నారు.

కంప్యూటర్ వితరణ

విశాలాంధ్ర-తిరువూరు: స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థుల ఉపయోగార్థం వాసవి క్లబ్ సభ్యులు శుక్రవారం కంప్యూటర్ను వితరణ ఇచ్చారు. క్లబ్ ఎన్టీఆర్ జిల్లా గవర్నర్ గడ్డం పవన్ కుమార్, జిల్లా ఇన్చార్జి ఆతుకూరి శ్రీదేవులు కంప్యూటర్, టేబుల్ ను తిరువూరు రీజినల్ చైర్మన్ వెంకటరమణ చేతుల మీదుగా కళాశాల ప్రిన్సిపాల్ రెబ్బు మురళీకృష్ణ కు అందజేశారు.

రైతులు ఎఫ్‌పీఓలో సభ్యులుగా చేరాలి

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) : రైతులు వారు పండించిన ఉత్పత్తులను నేరుగా మార్కెటింగ్ చేసుకుని వ్యాపారస్తులుగా లాభాలను ఆర్జించేందుకు ఫార్మర్ పోడ్యుజర్ ఆర్గనైజేషన్ (ఎఫ్‌పివో)లో సభ్యులుగా చేరేందుకు కృషి చేయాలని జేసీ ఎస్.నుపూర్ అజయ్ సంబందిత అధికారులను ఆదేశించారు. నాబార్డ్, వ్యవసాయ, అనుబంధ రంగాలు, సహకార శాఖాధికారులతో స్థానిక కలెక్టరేట్ వీడియోకాన్ఫరెన్స్ హాల్‌లో శుక్రవారం జేసీ జిల్లా స్థాయి పర్యవేక్షణ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు పండించిన ఉత్పత్తులను మధ్యవర్తులు, దళారిలు వ్యవస్థ లేకుండా నేరుగా వ్యాపారాలు నిర్వహించుకునే విధంగా సభ్యులకు అవకాశం ఉంటుందన్నారు. సభ్యులుగా ఎఫ్‌పీవోలో చేరి, రిజిస్ట్రరైన రైతు గ్రూపులకు 5 సంవత్సరాల వరకు రూ.25 లక్షలు వరకు రుణాలను పొందవచ్చునన్నారు. కనీసం 300 మంది రైతులు ఎఫ్‌పీవోలో సభ్యులుగా ఉండాలన్నారు. ఈ సమావేశంలో నాబార్డ్ ఏజీఎం మిళింద్ చౌసాల్కర్, జిల్లా వ్యవసాయ శాఖాధికారి ఎం.జయభారతి, జిల్లా సహకార శాఖాధికారి సీహెచ్ శైలజ, కో-ఆపరేటివ్ అసిస్టెంట్ రిజిస్ట్రార్ ధర్మరావు, ఉద్యాన శాఖాధికారి ఏడీ బాలజీకు మార్, పశు సంవర్థక శాఖాధికారి కె.విద్యాసాగర్, ఏపీ ఎంఐపీ పీడీ సుభాని, జిల్లా పట్టు పరిశ్రమ శాఖాధికారి ఎస్.సత్యనారాయణ, మార్క్‌ఫెడ్ జిల్లా మేనేజర్ నాగమల్లిక పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రం తనిఖీ

విశాలాంధ్ర-తిరువూరు: మండలంలోని కాకర్ల రైతు భరోసా కేంద్రంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా సహకార అధికారిణి చిత్రపు శైలజా ఆకస్మికంగా తనిఖీ చేశారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. జిల్లా రిజిస్ట్రార్ కిరణ్ కుమార్, ఎస్‌డిఎల్సీవో జ్యోతిర్మయి, లక్ష్మీపురం పీఏసీఎస్ అధ్యక్షులు తాళ్ళూరి నవీన్ కుమార్, సీఈవో బొల్లినేని రఘురామ్, ఆర్బీకే సిబ్బంది పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి త్రోబాల్ పోటీలకు 'సెయింట్ లూసీ' విద్యార్థులు

విశాలాంధ్ర-చందర్లపాడు: విజయవాడలోని ఇందిరా గాంధీ మునిసిపల్ స్టేడియంలో గురువారం జరిగిన స్కూల్ గేమ్స్ ఆఫ్ ఫెడరేషన్ ఇండియా నిర్వహించిన జిల్లా స్థాయి అండర్ -14 త్రో బాల్ సెలక్షన్‌లో ఎం.అనిల్ కుమార్, షేక్.రియాజ్‌లు ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి త్రోబాల్ పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ సిస్టర్ సువర్చల, పాఠశాల కరస్పాండెంట్ అజ్జీ, వైస్ ప్రిన్సిపాల్ రవి ప్రమీలలు తెలిపారు.

ప్యాంట్రీ కార్‌ల్లో ప్రమాదాల నివారణకు సేఫ్టీ డ్రైవ్

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : దూర ప్రాంతాలకు వెళ్ళు ఎక్స్‌ప్రెస్ రైళ్లల్లో ప్రయాణికులకు సరఫరా చేసే ఆహారపదార్థాలు తయారు చేసే ప్యాంట్రీ కార్‌ల్లో ఎటువంటి ప్రమాదాలు జరగకుండా నిబంధనలు అమలు చేసే విధంగా విజయవాడ డివిజన్ మీదుగా ప్రయాణించే రైళ్ళలో సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్ రాంబాబు వావిలపల్లి నేతృత్వంలో అధికారులు సేఫ్టీ డ్రైవ్ చేపట్టారు. ఈ డ్రైవ్ డిసెంబర్ 6 వరకు అన్ని ఎక్స్‌ప్రెస్ రైళ్లలో ప్యాంట్రీ కార్ల వలన ప్రయాణికులకు ఎటువంటి ప్రమాదాలు జరగకుండా భద్రత కోసం తనిఖీ చేయడం ఈ స్పెషల్ సేఫ్టీ డ్రైవ్ ప్రధాన లక్ష్యం.ఈ తనిఖీలో కమర్షియల్, ఎలక్ట్రికల్, మెకానికల్ అధికారులు తనిఖీలు చేపడతున్నారు. ఫైర్‌బాల్స్ మరియు మంటలను ఆర్పే యంత్రాల వినియోగం. వేడి బఫెట్ టైప్ ప్యాంట్రీ కార్లలో (ఎల్‌హెచ్‌బి కోచ్‌లు) మంటలేని వంట ఆచరణలో ఉంది, పాత్రలు,కుక్ వేర్ బాటమ్‌లు ఇండక్షన్ అనుకూలత,అయస్కాంత లక్షణాలను కలిగి ఉండాలి. డీప్ ఫ్రీజర్ వాటర్ ఫిల్టర్, బాటిల్ వంటి ఎలక్ట్రికల్ పరికరాల సదుపాయం సరైన పనిని నిర్ధారిస్తుంది.కూలర్, హాట్ కేస్, క్రిమి కిల్లర్స్, ఓవెన్ టోస్టర్ గ్రిల్, వాటర్ బాయిలర్స్, ఎలక్ట్రిక్ బర్నర్స్, రిఫ్రిజిరేటర్, ఎలక్ట్రికల్,చిమ్నీ కనెక్షన్లు మంచి స్థితిలో ఉన్నాయి. ఫిర్యాదుల పుస్తకం లభ్యతను కూడా అధికారులు పరిశీలించారు. డిఆర్ఎం శివేంద్ర మోహన్ మాట్లాడుతూ అన్ని ప్యాంట్రీ కార్లలో సేఫ్టీ డ్రైవ్‌లను పూర్తి స్థాయిలో నిర్వహించాలని అధికారులకు సూచించారు. ప్రయాణీకుల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలన్నారు.ప్యాంట్రీ కార్లకు సంబంధించి రైల్వే బోర్డు జారీ చేసిన భద్రతా ప్రోటోకాల్,మార్గదర్శకాలను తప్పనిసరిగా అమలు చేయాలన్నారు.

KVSR SIDDHARTHA COLLEGE OF PHARMACEUTICAL SCIENCES
Pinnamaneni polyclinic Road, Siddhartha Nagar, Vijayawada-10. Ph:0866-2479775
ISO 9001:2015 Certified Institution
Approved by AICTE, PCI New Delhi and Govt of AP
(Sponsors : Siddhartha Academy of General & Technical Education - Vijayawada)

RECRUITMENT OF FACULTY

Applications are invited from eligible candidates for the posts of **ASSISTANT PROFESSORS, ASSOCIATE PROFESSORS and PROFESSORS** in Pharmaceutics, Pharmaceutical Analysis, Pharmaceutical Chemistry, Pharmacology, Pharmacognosy and Pharmacy Practice.

QUALIFICATIONS & EXPERIENCE: As per AICTE & PCI norms.

Pay Scales: As prescribed by AICTE. Deserving candidates will be given attractive remuneration commensurate with qualification and experience.

Interested candidates may send their resumes along with xerox copies of certificates to college mail ID : **kvsrsiddharthapharma@gmail.com** on or before 03-12-2022.

Vijayawada
Dt.23-11-2022
(Sd/-) **P.LAKSHMANA RAO**
Secretary

అర్హులందరికీ సంక్షేమ పథకాలు : రక్షణనిధి

విశాలాంధ్ర-ఎ.కొండూరు : కుల మత రాజకీయపార్టీల కతీతంగా అర్హత కలిగిన ఉన్న ప్రతి ఒక్క పేదవాడికి సంక్షేమ పథకాలు అందిస్తూ పేదరిక నిర్మూలనే ప్రధాన లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందని తిరువూరు నియోజవర్గ ఎమ్మెల్యే కొక్కిలిగడ్డ రక్షణనిధి తెలిపారు. శుక్రవారం మండలంలోని కంభంపాడు దళితవాడ మాల పల్లెలో గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజా సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రక్షణనిధికి గ్రామంలో విశేష స్పందన లభించింది. ప్రజలు పూల హారాలతో అడుగడుగునా బ్రహ్మరథం పట్టారు. పేద ప్రజలకు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ఏవిధంగా ప్రజలకు అందుతున్నాయో అడిగి తెలుసుకున్నారు. అర్హులై ఉండి సంక్షేమ పథకాలు అందకపోతే అధికారులతో మాట్లాడి సంక్షేమ పథకాలు అందే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. డయాలసిస్ పేషంట్లకు రూ.10 వేల పెన్షన్ తో పాటు, విజయవాడలోని 12కార్పొరేట్ ఆసుపత్రు ల్లో ఆరోగ్యశ్రీ పథకం ద్వారా ఉచిత వైద్యంతో పాటు మందులు పంపిణీ చేస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కాలసాని నాగలక్ష్మి, జడ్పీటీసీ భూక్యాగనియా, వైస్ ఎంపీపీ గుంటక శివారెడ్డి, సర్పంచ్ కోట పుల్లమ్మ, ఎంపీటీసీ కోట పుల్లారావు,వైసిపి రాష్ట్ర నాయకులు నరెడ్ల వీరారెడ్డి, మాజీ జెడ్పిటీసి పాలెం అంజనేయులు, పీఏసీఎస్ అధ్యక్షులు, గుర్రాల వెంకట్రావు, వైసీపీ మండల సీనియర్ నాయకులు వజ్రాల బ్రహ్మానంద రెడ్డి, తహసీల్దార్ సిహెచ్ వెంకటేశ్వర్లు, ఈ ఓ ఆర్ డి, రాధిక, ఏవో షేక్ టిప్పు సుల్తాన్, ఆర్డబ్ల్యుఎస్ ఏఈ లక్ష్మి, ఎంఈఓ ఎం రాజశేఖర్, వీఆర్వో గవలపల్లి రవి, పంచాయతీ కార్యదర్శి జంగా శోభన్ బాబు,పంచాయతీ సచివాలయ సిబ్బంది, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

రానున్నది అభివృద్ధి నామ సంవత్సరమే

విశాలాంధ్ర-విస్సన్నపేట టౌన్: రానున్నది అభివృద్ధి నామ సంవత్సరమని ప్రజాప్రతినిధులు గుర్తించాలని ఎమ్మెల్యే కె.రక్షణనిధి అన్నారు. విస్సన్నపేటలో శుక్రవారం మండలపరిషత్తు సర్వసభ్య సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. అధికారులతో మండలంలో జరుగుతున్న అభివృద్ధి పనులపై సమీక్షించారు. ముందస్తు సమాచారం లేకుండా గృహాలకు విద్యుత్ సరఫరా నిలిపివేయటంపై పుట్రేల సర్పంచి కారుమంచి స్వాతి అధికారులను నిలదీశారు. ఈ సందర్భంగా మండలపరిషత్తు మాజీ సభ్యుడు గంజినబోయిన వెంకటేశ్వరరావు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ హయాంలో ప్రారంభమైన నూతిపాడు ఎత్తిపోతల, తెల్లదేవరపల్లి పైలెట్ ప్రాజక్టులను పూర్తి చేయాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. కార్యక్రమాల్లో ఎంపీపీ పి.మెర్సీ వనజాక్షి, జడ్పీటీసీ సభ్యుడు బీమిరెడ్డి లోకేశ్వరరెడ్డి, డీసీసీబీ డైరెక్టర్ భూక్యా రాణి, తహశీల్దారు కె.లక్ష్మి, ఎంపీడీఓ ఎస్.వెంకటరమణ, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు పాల్గొన్నారు.

ప్రణాళికా బద్ధంతా ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : స్వచ్ఛ్ సర్వేక్షన్-2023లో ప్రథమ ర్యాంక్ సాధించటమే లక్ష్యంగా ప్రణాళికా బద్ధంతా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని నగర పాలక సంస్థ సీఎంఓహెచ్ పి.రత్నావలి సంబంధిత అధికారులను ఆదేశించారు. స్థానిక నగర పాలక సంస్థ చీఫ్‌మెడికల్ ఆఫీసర్ కార్యాలయంలోని సీఎంఓహెచ్ చాంబర్‌లో బల్క్‌వేస్ట్ జనరేటర్స్ అయిన ఏపీఎస్ ఆర్టీసీ అధికారులు, హోటల్స్, కళ్యాణ మండపాల నిర్వాహకులతో శుక్రవారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్వచ్ఛ సర్వేక్షణ్‌ను దృష్టిలో ఉంచుకుని అధికారులు ప్రణాళికలు తయారు చేసుకుని పని చేయాలన్నారు. డిసెంబర్ 1వ తేదీలోపు ఆన్‌సైడ్ మెషిన్స్ ఏర్పాటు చేసుకొని ఆయా సంస్థల నుంచి ఉత్పత్తి ఆగుతున్న తడి చెత్తను కంపోస్ట్ ఎరువులుగా తాయారు చేసుకోవాలన్నారు. 2016 సాలిడ్ వేస్ట్ మానేజ్మెంట్ రూల్స్ అమలు చేసి స్వచ్ఛ సర్వేక్షణ్‌లో వీఎంసీకి మెరుగయినా ర్యాంక్ సాధించేందుకు సహకరించాలని సూచించారు. ఈ సమావేశంలో ఏపీఎస్ ఆర్టీసీ అధికారులు, హోటల్స్, కళ్యాణ మండపాల నిర్వాహకులు, ప్రజారోగ్య అధికారులు, శానిటరీ సూపర్‌వైజర్లు ,స్వచ్ఛ్ సర్వేక్షన్ పీఎంయు బృంద సభ్యులు పాల్గొన్నారు.

మహారాజశ్రీ విజయవాడ మొదటి అదనపు సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
IA.NO: 437/2019
IN O.S.NO: 221/2019

Between :
Chandragiri Venkata Reddy
S/o. Konda Guruva Reddy
D.NO: 42-4-61/A/2, Bhavani Recedency,
Rama Krishna Puram, Vijayawada
\- Petitioner

And

To,
Puli Pulla Reddy S/o. Pulla Reddy
D.No. 76-16-70 Reddy Colony,
Urmila nagar, Vijayawada
\- Respondent

పిటిషనర్ " **Shedule Property**" **Conditional attachament** కొరకు పై నెంబరు పిటిషన్ వేసియున్నారు. రెస్పాండెంట్ అయిన మీరు ది.21-12-2022న ఉదయంగం॥ 10.30 ని॥లకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయముగానీ న్యాయవాది ద్వారా గాని హాజరై తమకు గల ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల శ్రీ కోర్టు వారిచే మీ పరోక్షముగా తీర్మానించబడునని యిందు మూలముగా తెలియపరచటమైనది.

వాయిదా తేది : 21-12-2022
(శ్రీకోర్టు వారి ఉత్తర్వుల ప్రకారము)
M.S.KHALID B.Com, B.L
Advocate
54-18-39, Road No:1, Radio Colony,
ITI College Road. Vijayawada - 520008
Cell : 9392111319

మహారాజశ్రీ విజయవాడ మొదటి అదనపు సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
O.S.NO: 221/2019

Between :
Chandragiri Venkata Reddy
S/o. Konda Guruva Reddy
D.No : 42-4-61/A/2, Bhavani Recedency,
Rama Krishna Puram, Vijayawada
\- వాది

And

To,
Puli Pulla Reddy S/o. Pulla Reddy
D.No. 76-16-70 Reddy Colony,
Urmila nagar, Vijayawada - ప్రతివాది

వాది రూ.31,82,368/- ప్రతివాది నుండి రాబట్టుకునే నిమిత్తము పైనెంబరు దావా వేసియున్నారు. కావున ప్రతివాది ది.21-12-2022న ఉదయం గం॥10.30 ని॥లకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయముగానీ న్యాయవాది ద్వారా గాని హాజరై తమకు గల ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల శ్రీ కోర్టు వారిచే మీ పరోక్షముగా తీర్మానించబడునని యిందు మూలముగా తెలియపరచటమైనది.

వాయిదా తేది : 21-12-2022
(శ్రీకోర్టు వారి ఉత్తర్వుల ప్రకారము)
M.S.KHALID B.Com, B.L
Advocate
54-18-39, Road No:1, Radio Colony, ITI College Road. Vijayawada - 520008
Cell : 9392111319

జర్నలిస్టుల సమస్యల పరిష్కారమే ఏపీయూడబ్ల్యూజే ధ్యేయం

విశాలాంధ్ర-గన్నవరం : జర్నలిస్టుల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (ఏ.పీ.యూ.డబ్ల్యూ.జే) పనిచేస్తుందని యూనియన్ ఉమ్మడి కృష్ణాజిల్లా అధ్యక్షులు యు. వెంకట్రావ్ స్పష్టం చేసారు. యూనియన్ గన్నవరం నియోజకవర్గ అధ్యక్షులు కలపాల కరుణాకర్ ఆధ్వర్యంలో కార్తీక వనసమారాధన కార్యక్రమం శుక్రవారం చిన్నఅవుటపల్లి తోటల్లో జరిగింది. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథి గా హాజరైన వెంకట్రావ్ జర్నలిస్టులనుద్దేశించి ప్రసంగిస్తూ రాష్ట్రంలో జర్నలిస్టుల సమస్యల పై రాజీ లేనిపోరు సాగిస్తున్నామన్నారు. ప్రస్తుత ప్రభుత్వం జర్నలిస్టుల పట్ల చిన్న చూపు చూస్తున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. అక్రిడిటేషన్ ల్లో కోత విధించటంతోపాటు కరొనతో మృతి చెందిన జర్నలిస్టుల కుటుంబాలకు రూ. 5లక్షలు ఆర్థిక సాయం అందిస్తున్నట్లు జీవో ఇచ్చినా ఇంతవరకు ఒక్క కుటుంబానికీ సాయం అందించలేదని ఆరోపించారు. సమస్యలను ఎన్నోసార్లు మంత్రులు, సలహాదారుల దృష్టికి తీసుకు వెళ్లినా ఫలితం శూన్యమన్నారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా వార్తలు రాస్తున్న వారిపై కేసులు పెట్టి వేధిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. జర్నలిస్టులను ఇన్ని రకాలుగా ఇబ్బందులు పెడుతున్న ఈప్రభుత్వానికి గుణపాఠం తప్పదని హెచ్చరించారు. గన్నవరం నియోజకవర్గంలో జర్నలిస్టుల ఐక్యత రాష్ట్రానికే ఆదర్శమని కొనియాడారు. సభకు అధ్యక్షత వహించిన జిల్లా ఉపాధ్యక్షులు అట్లూరి రాజశేఖర్ మాట్లాడుతూ యూనియన్ సభ్యత్వాల్లో జిలాల్లోనే గన్నవరం నియోజకవర్గం మొదటిస్థానంలో ఉందని సభ్యులు అందిరి సహకారంతోనే ఇది సాధ్యమైందన్నారు. ఐకమత్యానికి మారుపేరైన గన్నవరం నియోజవర్గంలో సభ్యులందురు ఇదే రీతిగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. చిన్నపత్రికల సంగం రాష్ట్ర కార్యవర్గసభ్యులు ధనియాల అప్పారావు మాట్లాడుతూ జర్నలిస్టులు ఐకమత్యంగా ఉంటేనే సమస్యలు పరిష్కరించుకోగలమన్నారు. జిల్లా సహాయ కార్యదర్శి మున్నంగి నిరీక్షణరావు మాట్లాడుతూ నియోజకవర్గంలోని జర్నలిస్టులకు ఏ ఇబ్బంది వచ్చినా ఏపీయూడబ్ల్యూజే సభ్యులు సమిష్టిగా సాయం అందిస్తున్నారని కొనియాడారు. విలేఖర్ల సమస్యలను ప్రభుత్వం పరిక్షారించాలని లేని పక్షంలో తగ్గినమూల్యం చెలించక తప్పదని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో జిల్లా సభ్యులు కోడూరి రామకృష్ణ, తాటి కృష్ణ, నిడమర్తి దావీదు, సీనియర్ నాయకులు బడుగు గౌరీశంకర్, అక్కినేని శ్రీనివాసఫణీంద్ర, గోవిందరాజులు, సిహెచ్ వెంకటేశ్వరవు ఆర్ రాజేష్, దావీదు అనిల్ తదితరులు పాల్గొన్నారు. కరుణాకర్ జన్మదినోత్సవం సందర్భంగా జిల్లా అధ్యక్షుల చేతుల మీదుగా కేకు కోయించారు.

కరోనాలో చనిపోయిన జర్నలిస్టులకు రూ.5 లక్షలు ఇవ్వాలి

విశాలాంధ్ర-గన్నవరం : కరోన టెంలో చనిపోయిన విలేఖర్ల కు 5 లక్షలు నష్టపరిహారం చెల్లించాలని జిల్లా ఏపీ డబ్ల్యుజె జిల్లా అధ్యక్షులు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమెండ్ చేశారు. శుక్రవారం గన్నవరం నియోజకవర్గ ఏపీడబ్ల్యుజె ఆధ్వర్యంలో కార్తీక వనసమారదన జరిగింది.ముఖ్య అతిథిగా జిల్లా ఏపీ డెబ్ల్యూ జె అధ్యక్షులు వెంకట్రావు పాల్గొని ఆయన మాట్లాడుతూ దేశం లోని అని రాష్టలు కరోన టైములో చనిపోయిన విలేఖర్ల 5 లక్షలు నష్టపరిహారం చెల్లించరని, కానీ మన రాష్ట్ర సియం జగన్ ఒక్క రూపాయి కూడా చెల్లించలేదని చెలించలేదని విమర్శించారు. వైద్య ఖర్చులు అన్ని రాష్ట లు చెల్లిస్తే జగన్ ఒక్కరు రూపాయి చెల్లించలేదని విమర్శించారు. అక్రికేషన్ కమిటీలో సంబంధ లేని వారిని నియమించి యూనియన్ నాయకుల సలహాలు తీసుకోవటం లేదని ఎదో సాకు చెప్పి వారికి సంబంధించిన వారికి అగ్రికేషన్లు ఇచ్చారని అన్నారురు. జగన్ పాదయాత్రలో విలేఖర్ల ఇల్లు కట్టించి ఇస్తామని చెప్పిన సియం జగన్ మాట మరిచిపోయారని అన్నారు. విలేకర్ల సమస్యలు వెంటనే పరిష్కరించాలని లేని పక్షంలో బావిషత్ లో రాష్టం ప్రభుత్వం తగిన మూల్యం చెలించక తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో జిల్లా ఉపాధ్యక్షులు అట్లూరి రాజశేఖర్, జిల్లా నాయకులు నిరీక్షణరావు, అప్పారావు, టీ శివరామ కృష్ణ, రామకృష్ణ , గన్నవరం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కలపాల కరుణాకర్,ఉపాధ్యక్షులు సిహెచ్ వెంకటేశ్వరవు, గోవిందరాజులు ఆర్ రాజేష తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టుల పిల్లల చదువులపై ఫీజు రాయితీ కల్పించాలి

విశాలాంధ్ర-బంటుమిల్లి : సమాజశ్రేయస్సు కోసము అహర్నిశలు శ్రమిస్తున్న జర్నలిష్టుల పిల్లల చదువుల ఫీజులపై రాయితి కల్పించాలని కోరుతూ శుక్రవారం ఏపీయూడబ్ల్యూజే బంటుమిల్లి శాఖ కృష్ణాజిల్లా ఉపాధ్యక్షులు నందిగామ శివ శంకర వర ప్రసాద్ తో కలసి మండల విద్యశాఖాధికారి కె ఎస్ వి ప్రసాదుకు వినతిపత్రం అందజేశారు .ఈ సందర్భంగా కృష్ణాజిల్లా యూనియన్ ఉపాధ్యక్షులు ఎన్ ఎస్ ఎస్ వి ప్రసాద్ మాట్లడుతూ జర్నలిష్టులు కలాన్ని చేతబూని సమాజ శ్రేయస్సు కోసము అహర్నిశలు శ్రమిస్తున్నారన్నారు .అభివృద్ధి స్థిరాస్తులు వనరులు లేకపాయినా జర్నలిజాన్ని నమ్ముకుని ప్రజాసమస్యలపై పోరాటం చేస్తున్న జర్నలిష్టులు పిల్లల చదువులకు ఫీజులు కట్టలేని స్థితిలో ఉన్నారన్నారు .వారి పిల్లల చదువుల ఫీజు రాయితీ పై పాఠశాలల యాజమాన్యాలతో మాట్లాడి ఫీజు రాయితీ కల్పించాలని ఎంఇఓ ని కొరారు .జర్నలిష్టుల పిల్లల చదువుల ఫీజు రాయితీపై స్పందించిన ఎంఇఓ కె ఎస్ వి ప్రసాదు మాట్లడుతూ తప్పకుండ జర్నలిష్టుల పిల్లల చదువు ఫీజు రాయితీపై పాఠశాలల యజమాన్యాలతో మాట్లాడి ఇప్పిస్తానని హామీ ఇచ్చారు .ఈ కార్యక్రమంలో ఏపీయూడబ్ల్యూజే బంటుమిల్లి శాఖ సభ్యులు మాగంటి కనక చింతయ్య ,పులి మల్లిఖార్జునరావు ,వక్కపాటి శివ ప్రసాద్ ,బొమ్మనబోయిన రమేష్ ,జి రామంజనేయులు ,కొప్పినేటి నారాయణరావు ,కొప్పినేటి కృష్ణ మూర్తి ,ముత్యాల రవి కుమార్ ,గుద్దటి శ్రీనివాసరావు తదితరులు పాల్గోన్నారు ....

దక్షిణ భారతదేశపు మార్కెట్ కోసం టాటా సంపన్న్ ప్రత్యేక మసాలాలు

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): టాటా కన్స్యూమర్ ప్రొడక్ట్స్‌కు చెందిన టాటా సంపన్న్ ఆంధ్రప్రదేశ్, తెలంగాణా తో పాటుగా కర్నాటక మార్కెట్‌లను లక్ష్యంగా చేసుకుని ప్రత్యేకంగా మసాలాలు విడుదల చేసింది. ఇప్పటికే పాలిష్ చేయని పప్పులు, అత్యున్నత నాణ్యత కలిగిన నిత్యావసరాలు, సహజసిద్ధమైన నూనెలు సహా నాణ్యమైన ఆహార పదార్థాలను టాటా సంపన్న్ ఈ మార్కెట్‌లలో అందిస్తుంది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణా, కర్నాటక రాష్ట్రాల వినియోగదారులను లక్ష్యంగా చేసుకుని పులిహోర, మలబార్ చికెన్, సాంబార్ మసాలా, పసుపు, కారం, ధనియాల పొడి సహా విస్తృత శ్రేణిలో మసాలాలను సైతం ఇప్పుడు అందించబోతుందని టాటా కన్స్యూమర్ ప్రొడక్ట్స్ ప్యాకేజ్డ్ ఫుడ్స్ (ఇండియా) ప్రెసిడెంట్ దీపికా భాన్ తెలిపారు. వినియోగదారుల అభిరుచులను పూర్తిగా అర్థం చేసుకుని, వారి మనసుకు నచ్చే రీతిలో తమ ఉత్పత్తులను విడుదల చేశామంటూ ప్రతి భారతీయ కుటుంబానికీ అత్యున్నత నాణ్యత కలిగిన మసాలాలను అందించాలనేది తమ లక్ష్యమని ఆయన అన్నారు.

ఫ్రై డే ఓపెన్ ఫోరం మేళ

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : నగర పాలక సంస్థలోని మూడు జోనల్ కార్యాలయాల్లో పట్టణ ప్రణాళిక సిబ్బంది శుక్రవారం ఫ్రై డే ఓపెన్ ఫోరం మేళ నిర్వహించారు. ఈ మేళాలో సుమారు 15 మంది పాల్గొని పట్టణ ప్రణాళిక శాఖకు సంబంధించిన సమస్యలను తెలిపి తమ అనుమానాలను నివృత్తి చేసుకున్నట్లు సంబందిత అధికారులు తెలరిపారు. పెండింగ్‌లో ఉన్న ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను త్వరితగతిన పూర్తి చేయడమే ఈ మేళా యొక్క ముఖ్యోద్దేశ్యమని, ప్రభుత్వం ఎల్ఆర్ఎస్ పెండింగ్ దరఖాస్తుల పరిష్కారానికి వచ్చే జనవరి 31వ తేదీ వరకు పొడిగించినట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో నగరంలోని మూడు సర్కిల్స్‌లో నిర్వహించిన మేళాలో వచ్చిన మూడు దరఖాస్తులను పరిశీలించి త్వరితగతిన పరిష్కరించినట్లు తెలిపారు. ప్రతి శుక్రవారం ఉదయం 10.30 గంటల నుండి మధ్యాహ్నం 1.00 వరకు మూడు సర్కిల్ కార్యాలయాల్లో ఓపెన్ ఫోరం మేళా నిర్వహించటం జరుగుతుందని, లైసెన్సెడ్ సర్వేయర్లు, లైసెన్సెడ్ టెక్నికల్ పర్సన్స్, ఇంజనీర్‌లు, భవన నిర్మాణదారులు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకుని తమ సమస్యల పరిష్కరించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీపీబీఓ, టీపీఎస్, టీపీఓ, ఏసీపీ, డీసీపీ పాల్గొన్నారు.

సచివాలయం, ఆర్బీకేలు ప్రారంభం

విశాలాంధ్ర-పెడన : కొప్పల్లి గ్రామంలో 40 లక్షల రూపాయల వ్యయంతో నూతనంగా నిర్మించిన గ్రామ సచివాలయం, ముచ్చర్ల గ్రామంలో 21.80 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన రైతు భరోసా కేంద్రాన్ని రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్, బందరు పార్లమెంట్ సభ్యులు వల్లభనేని బాలసౌరితో కలసి ప్రారంభోత్సవం చేశారు. శుక్రవారం మంత్రి కొప్పల్లి సచివాలయ పరిధిలోని ముచ్చిలిగుంట, కొప్పల్లి, ముచ్చర్ల గ్రామాలకు రూ 1.03 కోట్ల రూపాయల వ్యయంతో ఇంటింటికి మంచినీటి కుళాయి కనెక్షన్ త్వరలోనే ఇవ్వనున్నట్లు రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్ అన్నారు. శుక్రవారం మంత్రి బందర్ పార్లమెంట్ సభ్యుడు వల్లభనేని బాలశౌరితో కలసి గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమం లో పాల్గొని రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల లబ్ధిని గ్రామస్తులకు వివరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంతో ప్రజా ప్రతినిధులను ప్రజల వద్దకు పంపే విధానం ఒక గొప్ప కార్యక్రమం అని కొనియాడారు. బందర్ పార్లమెంట్ సభ్యుడు వల్లభనేని బాల సౌరి మాట్లాడుతూ ప్రజా ప్రతినిధులు జవాబుదారీతనంతో ఉంటూ, అర్హులై ఉండి కూడా లబ్ధి చేకూరని వారికి గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంతో అక్కడికక్కడే సమస్యకు పరిష్కారం లభిస్తుందని అన్నారు . ముచ్చిలి గుంటగ్రామంలో స్కూలు నిర్మాణానికి ఎంపీ నిధుల నుంచి అవసరమైన నిధులను మంజూరు చేయనున్నట్లు గ్రామస్తులకు ఎంపీ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు పూరెళ్ల. దుర్గా భవాని కోటేశ్వరరావు, చందన జగన్మోహనరావు, పెడన ఎంపీపీ రాజులపాటి వాణి, మండల పరిషత్ ప్రత్యేక ఆహ్వానితులు రాజులపాటి అచ్యుతరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ గరికపాటి చారుమతి నాయుడు, ఆర్ బి కే చైర్మన్ కాగిత సోములు, పి ఏ సి ఎస్ చైర్మన్ గాజుల శ్రీనివాస రావు, మండల పార్టీ అధ్యక్షుడు కొండవీటి నాగబాబు, పెడన ఇంచార్జ్ గూడూరు మండలం ఎంపీడీవో డి సుబ్బారావు, తాసిల్దార్ పీ మధుసూదన రావు, వివిధ శాఖల అధికారులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, వైయస్సార్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

రిటైనింగ్ వాల్ 3వ దశ నిర్మాణం పూర్తి చేయండి

జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) : ముడవ దశ రిటైనింగ్ వాల్ నిర్మాణానికి ముల్ల పొదలు తొలిగించి తుది ఎలైన్‌మెంట్ ప్రక్రియ పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు సంబందిత అధికారులను ఆదేశించారు. కృష్ణానదిలో మూడవ దశలో నిర్మించే రిటైనింగ్ వాల్ నిర్మాణానికి చేపట్టాల్సిన పనుల చర్యలపై కలెక్టర్ స్థానిక కలెక్టర్ కార్యాలయం నుంచి శుక్రవారం నగర పాలక సంస్థ మున్సిపల్ కమీషనర్ స్వప్నల్ దినకర్ పుడ్కర్, సబ్ కలెక్టర్ అతిదిసింగ్, ఇరిగేషన్, రెవెన్యూ అధికారులతో గూగుల్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కృష్ణానది లోతట్టు ప్రాంతాల ముంపు నివారణకు ఇప్పటికే కనకదుర్గమ్మ వారధి నుండి కోటి నగర్ వరకు 1.2 కిలో మీటర్ల పొడవున, కనకదుర్గమ్మ వారది నుండి కోటి నగర్ వరకు 1.2 కిలో మీటర్ల పొడవున రూ.122.90 కోట్లతో రెండవ దశలో రిటైనింగ్ వాల్ నిర్మాణం పూర్తి చేయడం జరిగిందన్నారు. ముడవ దశలో పద్మావతి ఘాట్ నుండి కనకదుర్గ వారధి మధ్య కృష్ణానది వెంబడి 1.05 కిలో మీటర్లు పొడవున రూ.129.51కోట్లతో చేపట్టే రిటైనింగ్ వాల్ పనులు చేపట్టేందుకు అవసరమైన ప్రక్రియను పూర్తి చేయాలన్నారు. రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులు సమన్వయంతో నదీ కరకట్ట వెంబడి ఉండే ముల్లపొదలను తొలగించి తుది ఎలైన్‌మెంట్ చేయాలని ఆదేశించారు. మూడవ దశ రిటైనింగ్ వాల్ నిర్మాణం పూర్తి అయితే కృష్ణలంకలోని రణదీవ్ నగర్, గౌతమినగర్, నెహ్రూ నగర్, ద్వారక నగర్‌లో నివసిస్తున్న 30 వేల మంది జనాభాకు వరద ముంపు నుండి రక్షణ కలుగుతుందన్నారు. కృష్ణానదికి 12 లక్షల క్యూసెక్కుల వరద వచ్చినా నదీ తీర ప్రాంత ప్రజలకు ఎలాంటి ముంపు సమస్య తలెత్తదని తెలిపారు. గూగుల్ కాన్ఫరెన్స్‌లో ఇరిగేషన్ ఎస్ఇ ఎస్.తిరుమలరావు, ఇఇ కృష్ణరావు, తహాశీల్థార్ వెన్నెల శ్రీను పాల్గొన్నారు.

మహిళల్లో హింసను ఎదుర్కొనే ఆత్మస్థైర్యం ఉండాలి

మానవ సృష్టికి మూలమైన మహిళాలను గౌరవించడం ద్వారానే హింసను అరికట్టవచ్చుని, తల్లి, చెల్లి, భార్య స్థానాలకు ప్రతిరూపమైన స్త్రీని కుటుంబ వ్యవస్థలో పవిత్రంగా ఆరాధించాలని జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు అన్నారు. అంతర్జాతీయ మహిళా హింస వ్యతిరేక దినోత్సవం సందర్భంగా శుక్రవారం స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో స్థానిక కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన అవగాహన సదస్సును కలెక్టర్ శుక్రవారం ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ స్త్రీ లేనిదే జననం, గమనం, జీవం, సృష్టే లేదని అంత గొప్ప విలువైన స్త్రీ మూర్తిని గౌరవించుకోవాల్సిన అవసరం ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. తల్లిగా లాలిస్తు, చెల్లిగా తోడుంటూ, భార్యగా సహజీవనం చేస్తూ పలు సేవలుచేస్తున్న స్త్రీకి గౌరవప్రదమైన స్థానం ఇచ్చి పవిత్రతతో ఆధారించినప్పుడు మహిళాలపై హింసకు తావుండదన్నారు. సమాజంలో మహిళాల రక్షణకు ప్రభుత్వం అనేక చట్టాలను తీసుకువచ్చినప్పటికి మహిళాలపై లైంగిక వేధిపులు, అత్యాచారలు వంటి సంఘటనలు జరగడం బాధాకరమన్నారు. మహిళా హింస నివారణపై మహిళల కంటే పురుషకే అవగాహన సదస్సును నిర్వహిస్తే మరింత మంచి ఫలితాలుంటాయని అభిప్రాయపడ్డారు. స్త్రీ పట్ల అనుసరించాల్సిన తీరు, మహిళపై శారీరక, మానసిక, లైంగిక హింసలకు పాల్పడిన వారికి చట్టాల ద్వారా తీసుకునే కఠిన చర్యలు వివరిస్తే హింసలపై వివరించాలన్నారు. మహిళాల ఆర్థిక సాధికారిత, బాల్య వివాహల నిర్మూలన, మహిళా చట్టాలు, హక్కులపై అవగాహన కల్పించేందుకు కృషి చేయాలన్నారు. మహిళల నుండి అందిన ఫిర్యాధులను తక్షణమే విచారించి బాధ్యులపై చర్యలు తీసుకుని కేసులు నమోదు చేస్తున్నట్లు చెప్పారు. మహిళలపై హింస కేసులను సాధ్యమైనంత త్వరగా విచారణ ప్రక్రియ పూర్తి చేసి నింధితులపై చట్టాప్రకారం చర్యలు తీసుకుంటే ఫలితం ఉంటుందన్నారు. తొలుత కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన మానవ హారంలో పాల్గొన్న కలెక్టర్ నేను సైతం నాదేశ మహిళాలు, బాలికలపై జరుగుతున్న హింస, దోపిడి, అత్యాచారాలు, లైంగిక వేధింపులను వ్యతిరేకిస్తానని, మహిళా హక్కుల పరిరక్షణ, సాధికరతకు ఆత్మసాక్షిగా భరోసాగా ఉంటామని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ భాగ్యలక్ష్మి, డిప్యూటీ మేయర్లు, శైలజరెడ్డి, దుర్గ, కార్పొరేటర్లు చైతన్యరెడ్డి, రత్నకుమారి, జి.గోదావరి, లావణ్య, ఏ.విజయలక్ష్మి, ఐసీడీఎస్ పీడీ ఉమాదేవి, దిశ ఎస్ఐ పూర్ణిమ, సీడబ్ల్యుసీ చైర్ పర్సన్ సువార్త, మానసిక వైద్య నిపుణులు కల్యాణిరెడ్డి, కృష్ణకుమారి, పీడీపీవోలు మంగమ్మ, గ్లోరి, లలిత, లక్ష్మిబార్గవి, రేణుక, నాగమణి పాల్గొన్నారు.

వాతావరణం మార్పిడితో రైతుల్లో ఆందోళన

విశాలాంధ్ర-కూచిపూడి : వాతావరణంలో సంభవిస్తున్న తాత్కాలిక మార్పులతోపాటు ప్రసారమాధ్య మాల్లో వరసగా అల్ప ద్రోణిలు సంభవిస్తున్నాయంటూ కొనసాగుతున్న ప్రచారాలతో రైతులు తీవ్ర ఆందోళనలో కొట్టుమిట్టాలాడుతున్నారు. దీనిలో భాగంగానే శుక్రవారం కోసిన వారిపై హడావిడిగా కుప్పలు వేయించుకోవడం, ఎంత ద్వారా కోసి నూర్చుకున్న ధాన్యాన్ని పర్దాలు కప్పుకుని వర్షపు జల్లులకు తడవకుండా చూసుకోవడానికీ రైతులు తలమునకలై నారు. వాతావరణ మార్పిడిపై జరుగుతున్న విస్తృత ప్రచారాలతో అధిక మొత్తం చెల్లించి కుప్పలు వేయించుకోవాల్సిన పరిస్థితి సంభవించింది. ఈ పనులకు అవనిగడ్డ, రేపల్లె నియోజకవర్గాల వాహనాల్లో కూలీలు తరలి వచ్చారు, కోతకోసిన పనులను కట్టివేసి కుప్ప వేయడానికి ఎకరానికి రూ.2, 500లనుంచిరూ. 3వేలు కూలీలకు చెల్లిస్తున్నట్లు సైదులు తెలిపారు. వాతావరణం లో సంభవిస్తున్న మార్పుల పుణ్యమానికోతకోయటానికి ఎకరానికి మూడున్నర వేలు రూపాయలు వెచ్చించామని, కట్టివేతకు అదనంగా మరొక 3000 రూపాయలుదాకా చెల్లించాల్సి రైతులు వాపోయారు.

చినముత్తేవి హైస్కూల్‌కు ఎస్బిఐ కంప్యూటర్

విశాలాంధ్ర-కూచిపూడి : కూచిపూడి లోని భారతీయ స్టేట్ బ్యాంక్ శాఖ శుక్రవారం మొవ్వ మండలంలోని చినముత్తేవి జిల్లా పరిషత్ హైస్కూల్ కు కంప్యూటర్ బహుకరించారు. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సేవా కార్యక్రమంలో భాగంగా పాఠశాలలోనే ఉపాధ్యాయులు, విద్యార్థులు కంప్యూటర్ సేవలు వినియోగించుకునేందుకు వీలుగా అందజేశామని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మేనేజ్మెంట్ పేర్కొంది. ఈ కార్యక్రమంలో ఆ బ్రాంచ్ మేనేజర్ జి సుమతి, ఫీల్డ్ ఆఫీసర్ జి రాఘవేంద్ర రెడ్డి, చినముత్తేవి పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎన్ వి సాయికుమార్, విశ్రాంత పోస్ట్ మాస్టర్ రాయపాటి మధుసూదన రావు, ఉపాధ్యాయులు, గ్రామస్తులుపాల్గొన్నారు. యాజమాన్యం భారతీయ స్టేట్ బ్యాంక్ ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు.

కామన్వెల్త్ క్రీడలకు కేఎల్‌యూ విద్యార్థిని

విశాలాంధ్ర-తాడేపల్లి: కేఎల్ విశ్వవిద్యా లయంలో బీఏ ఐఏఎస్ మూడవ సంవ త్సరం చదువుతున్న అంతర్జాతీయ ఫవర్ లిఫ్టర్ సాదియా అల్ మాన్ కామన్వెల్త్ క్రీడలకు ఎంపికైనట్లు విశ్వవిద్యాలయం క్రీడల అసోసియేట్ డీన్ డాక్టర్ కె.హరి కిషోర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆయన మాట్లాడుతూ ఫవర్ లిఫ్టింగ్‌లో అత్యంత ప్రతిభావంతురాలు అయిన సాదియా కామన్వెల్త్ క్రీడలకు ఎంపిక కావడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఈ నెల 27 నుండి డిశంబరు 1 వరకు న్యూజిలాండులో జరగనున్న కామన్వెల్త్ క్రీడల్లో ఫవర్ లిఫ్టింగ్ విభాగంలో పోటీ పడనున్న సాదియాకు విశ్వవిద్యాలయ ఉప కులపతి డాక్టర్ జి.పార్థసారదివర్మ, ప్రో వైస్ చాన్సలర్ డాక్టర్ ఎన్.వెంకట రామ్‌లు మాట్లాడుతూ సాదియా కామన్వెల్త్ క్రీడల్లో మంచి ప్రతిభ కనబరిచి దేశానికి, రాష్ట్రానికి విశ్వ విద్యాలయానికి మంచి పేరు ప్రతిష్టలు తీసుకురా వాలని కోరారు. డీన్, విద్యార్థి సంక్షేమ విభాగ అధిపతి డాక్టర్. హనుమంత రావు వ్యాయామ ఉపాధ్యాయు రాలు డాక్టర్ కె.సుజాత అధ్యాపకులు సాదియాకు వీడ్కోలు పలికారు.

కొత్త ఆవిష్కరణలకు స్ఫూర్తినిచ్చేలా టెక్‌ఫెస్ట్

విశేషంగా ఆకట్టుకుంటున్న సాంకేతిక ప్రదర్శన

విశాలాంధ్ర-విజయవాడ : రాష్ట్ర సాంకేతిక విద్య, శిక్షణా సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పాలి టెక్‌ఫెస్ట్-2022 కొత్త ఆవిష్కరణలకు స్ఫూర్తిదాయంగా నిలిచింది. రాష్ట్రంలోని పాలిటెక్నిక్ విద్యార్థులు తయారు చేసిన ప్రాజెక్టుల ప్రదర్శన సందర్శకులను విశేషంగా ఆకట్టుకుంటుంది. విజయవాడ నగరంలోని ఎస్ఎస్ కన్వెషన్‌లో గురువారం ఏర్పాటు చేసిన ఈ ఎగ్జిబిషన్ శనివారం సాయంత్రం వరకు ఉంటుంది. ఈ ప్రదర్శనలో 230 స్టాల్స్ ఏర్పాటు చేశారు. సాంకేతిక విద్యా శాఖ డైరెక్టర్ సి.నాగరాణి శుక్రవారం ఈ ఎగ్జిబిషన్‌ను సందర్శించారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇలాంటి ప్రదర్శనలు విద్యార్థుల్లో సృజనాత్మక ఆలోచనలకు ప్రోత్సాహకంగా ఉంటాయని తెలిపారు. రానున్న రోజుల్లో మరింత సాంకేతిక పరిజ్ఞానం వస్తుందని వాటిని విద్యార్థులు ఆకళింపు చేసుకోవాలని సూచించారు. ప్రాజెక్టుల పనితీరును విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఆమె వెంట సాంకేతిక విద్యా శాఖ జాయింట్ డైరెక్టర్ వి.పద్మారావు, సాంకేతిక విద్యాశాఖ బోర్డు కార్యదర్శి కె.విజయభాస్కర్, సంయుక్త కార్యదర్శులు కె.నారాయణరావు, జానకి రామయ్య, ఎంవీవీ.రామకృష్ణ, కాకినాడ రీజినల్ జాయింట్ డైరెక్టర్ సత్యనారాయణమూర్తి, తిరుపతి రీజినల్ జాయింట్ డైరెక్టర్ నిర్మల కుమారిప్రియ తదితరులు పాల్గొన్నారు.

ఈ ప్రదర్శనలో నీటి బిందువులో స్వాగతం చెప్పే వెల్‌కమ్ కర్టన్, వికలాంగులకు ఇబ్బంది లేకుండా ప్రయాణించే మూడు చక్రాల బండి. కదలలేని స్థితిలో ఉండే రోగులు సాంకేతిక విధానంలో సంజ్ఞలు తెలియజేయటం, ఘన వ్యర్థాల నుంచి ద్రవ ఎరువును తయారు చేసి పంటలకు అవసరమైయ్యే విధంగా సరఫరా చేయటం, వాహన ప్రమాదాల నివారణకు సెన్సార్‌ల అమరిక, రాకెట్‌లు పని చేసే విధంగా చిత్తు కాగితాలు ఉపయోగించి ఇటుకలు తయారు చేయటం, సాంప్రదాయేతర ఇంధనం ఉత్పత్తి చేయటం వంటి పలు అంశాలు ఉన్నాయి. రాష్ట్రం నలుమూలల నుంచి వచ్చిన విద్యార్థులు ఉత్సాహంగా ప్రాజెక్టుల ప్రత్యేకతలను సందర్శకులకు వివరిస్తున్నారు. సాయంత్రం వేదిక నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. కూచిపూడి, జానపద నృత్యం, స్కిట్‌లతో ప్రేక్షకులను అలరింపజేశారు.